www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

TV3 CHANNEL

శనివారం 3 - 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 226 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ప్రధానికి స్వాగతం పలకడం అదృష్టం



జనసేన నేత నాగబాబు

2వ పేజీలో..

## టీటీడీ వినూత్న ప్రయోగం

ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్

2లో..

## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ



**న్యూఢిల్లీ, మే 2 :** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు ➤ 2వ పేజీలో..

## ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన మసీదుల మూత



**లక్నో, మే 2 :** ఉత్తర్ ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అక్రమ మసీదులు, మదర్సాలపై ఉక్కుపాదం మోపుతోంది. ముఖ్యంగా భారత్-నేపాల్ సరిహద్దుల్లోని ఉన్నవాటిపై అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లా పాలనాధికారులు, స్థానిక పోలీసులు, సశస్త్ర సీమా బల్(ఎస్ఎస్‌బీ) వంటి కేంద్ర దళాల సమన్వయంతో శుక్రవారం పెద్ద ఎత్తున యాక్షన్ చేపట్టింది. అక్రమ మసీదుల్ని మూసేయడంతో పాటు ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా నిర్మించిన మతపరమైన నిర్మాణాలు కూల్చేశారు. మహారాజ్‌గంజ్ జిల్లాలో, అధికారులు 11 మదర్సాలను సీజ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో నిర్మించిన మసీదులు, మందిరాలతో ➤ 2వ పేజీలో..

## అఘోరి శ్రీనివాస్‌కు 14రోజుల రిమాండ్



**షాద్‌నగర్, మే 2 :** సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశపెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశపెట్టవెల్సి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. పోలీసులు ➤ 2వ పేజీలో..



# చిరకాల స్వప్నం... సాకారం కాబోతోంది

**స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం**

- అమరావతి అంటే ఒక నగరం కాదు... ఒక శక్తి
- 60 వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు
- ఇవన్నీ ఏపీ ప్రగతికి.. వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత.. ఉమ్మడి ఏపీలో ఐటీకి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

**అమరావతి, మే 2 :** ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదనీ.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ➤ 2వ పేజీలో..



## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

- గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది
- అధికారం చేపట్టాక.. అంధకారం నుంచి పట్టాలెక్కిస్తున్నాం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం..
- రైతుల త్యాగాలు.. వారి ఉద్యమాలు చారిత్రాత్మకం
- మోడీ డైనమిక్ లీడర్‌షిప్‌తో ఐదో స్థానానికి దేశ ఆర్థిక వ్యవస్థ
- అమరావతి పునర్నిర్మాణ సభలో సీఎం చంద్రబాబు



**అమరావతి,మే2(ఆర్ఎన్ఎ):** అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. ➤ 2వ పేజీలో..

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

**చంద్రబాబుతో టెక్ దిగ్గజ సంస్థల భేటీ**

**అమరావతి, మే 2 :** అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ➤ 2వ పేజీలో..




## భూములిచ్చిన రైతల త్యాగాలు మరువలేనివి



- లాఠీ దెబ్బలు.. కేసులను ఎదుర్కొని నిలిచారు
- మీరిచ్చింది భూమి కాదు... రాష్ట్రానికి భవిష్యత్
- వారి కష్టనష్టాలను గుర్తు పెట్టుకుని అమరావతి నిర్మాణం
- గుండెల్లో బాధ పెట్టుకుని వచ్చిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు
- అమరావతి పునర్నిర్మాణ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,మే2(ఆర్ఎన్ఎ):** రాజధాని నిర్మాణానికి 34000 ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులుకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నమస్కారాలు తెలిపారు. అమరావతి రైతులు ➤ 2వ పేజీలో..

### అమరావతి వేదికపై ఆసక్తికర సన్నివేశం

**పవన్‌కు చాక్లెట్ ఇచ్చి ఆశ్చర్య పరచిన మోడీ**

**అమరావతి, మే 2 :** అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడుక అమరావతిలో పెద్దేతున్న ➤ 2వ పేజీలో..

## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్...



**వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు**

**అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం**

**అమరావతి, మే 2 :** ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ ➤ 2వ పేజీలో..

## మళ్ళీ క్రికెట్ బరిలోకి కపిల్ దేవ్!



భారత క్రికెట్‌కు మరోసారి గర్వకారణమైన ఘట్టం ఎదురైంది. ఈసారి కొత్త రూపంలో 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ తిరిగి క్రికెట్ ప్రపంచంలోకి ➤ 2వ పేజీలో..

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం

**యుద్ధం వస్తుందన్న భయంలో పాలకులు - 2నెలలకు సరకులు సిద్ధం చేసుకోవాలని ఆదేశం**



**న్యూఢిల్లీ, మే 2 :** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు ఉల్‌హక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను ➤ 2వ పేజీలో..

## వివాహేతర బంధంతో భర్త దారుణ హత్య

**కేసును ఛేదించిన తెనాలి పోలీసులు**



**గుంటూరు, మే 2 :** వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి.. పరాయి వ్యక్తి మోజులో పడి కట్టుకున్నవారిని సైతం కాటికి పంపిస్తున్నారు.. ఈ మధ్య కాలంలో ఇలాంటి కేసులు మరీ ఎక్కువగా వెలుగుచూస్తున్నాయి.. తాజాగా, గుంటూరు జిల్లాలోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహిత ప్రియుడితో కలిసి ➤ 2వ పేజీలో..

## ప్రపంచ రాజధానుల సరసన అమరావతి

**అధునాతన నగర నిర్మాణం : మంత్రి నారాయణ**

**అమరావతి, మే 2 :** ఏపీ కలల రాజధాని అమరావతిని తరతరాలు గర్వపడేలా నిర్మిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అమరావతి పునర్నిరమాణ సభలో ఆయన ప్రసంగించారు. పదేళ్ల క్రితం ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పురుడు పోసుకుంది. పునఃప్రారంభం కూడా ఆయన చేతుల మీదుగా జరగడం మన అదృష్టం అని అన్నారు. ప్రపంచంలోనే అగ్రభాగాన ఉన్న 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలనే లక్ష్యంతో 2014-19లోనే రూ.40వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. దాదాపు రూ.9వేల కోట్ల పనులు పూర్తి చేశాం. గత ప్రభుత్వం నిర్వాకంతో గత ఐదేళ్లలో రాజధాని పనులు నిలిచిపోయాయి. అధికారంలోకి వస్తే అమరావతిని పూర్తి చేస్తామని కూటమి తరఫున ఎన్నికల ముందు చెప్పాం. ప్రధాని ఆశీస్సులతో సీఎం చంద్రబాబు సారథ్యంలో మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటాం' అని మంత్రి నారాయణ అన్నారు.

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- డీప్ వాటర్ సీపోర్టుకు ప్రారంభించిన ప్రధాని
- మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్
- థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదంటూ మోడీ చురకలు



**తిరువనంతపురం, మే 2 :** కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇదీ చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తు న్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరిం చుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో ➤ 2వ పేజీలో..

# చిరకాల స్వప్నం.. సాకారం కాబోతోంది



ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో

అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు

ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ

బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ- మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళుతుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు




దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. 'నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'రైట్ -టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోదీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటుచూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజా తీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సోనియా రాహుల్‌లకు కోర్టు నోటీసులు

సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షం వారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రాజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.



## టీటీడీ వినూత్న ప్రయోగం

**తిరుమల, మే 2 :** భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టిటిడి ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై భక్తులు తమ అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైన వాటిని ఎంచుకోవాలి. అనంతరం, అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్ ను ఎంచుకోవచ్చు. సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు-మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదుగా రేట్ చేయాల్సి ఉంటుంది. భక్తులు తమ అభిప్రాయాన్ని గరిష్ఠంగా 600 అక్షరాల పరిమితిలో టైప్ చేయవచ్చు లేదా వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రాయం సమర్పించిన వెంటనే, మీ అభిప్రాయం విజయవంతంగా నమోదు చేయబడింది. మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు అనే ధృవీకరణ సందేశం వస్తుంది. భక్తుల నుండి అందిన అభిప్రాయాలను టిటిడి యాజమాన్యం పరిగణనలోకి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది.

## వివాహేతర బంధంతో భర్త హత్య

భర్తను హత్య చేసింది .. అయితే, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసుల విచారణలో సంచనల అంశాలు వెలుగు చూశాయి.. పోలీసులు వెల్లడించిన విషయాల్లోకి వెళ్తే.. గత నెల 26న తెనాలి రూరల్ మండలం మల్లెపాడులో పృథ్వీరాజ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేయబడ్డాడు.. అయితే, ఐదేళ్ల క్రితం వెంకటలక్ష్మితో పృథ్వీరాజ్ కు వివాహం జరిగింది.. వెంకటలక్ష్మికి మొదటి భర్త చనిపోవడంతో పృథ్వీరాజ్ తో రెండోపెళ్లి జరిపించారు. ఉపాధి కోసం బెంగుళూరు వెళ్లారు దంపతులు. అయితే, బెంగుళూరులో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మికి పరిచయం ఏర్పడింది.. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది.. కొన్నిరోజుల తరవాత బెంగుళూరులో ఉండలేక పృథ్వీరాజ్ తెనాలి వచ్చి ఆటోనడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.. కొన్నాళ్లపాటు- బెంగుళూరులో కోటేశ్వరరావుతోనే ఉండిపోయింది వెంకటలక్ష్మి. మద్యంతాగి కొడుతుండడంతో తిరిగి భర్త వద్దకు వచ్చింది.. అయితే, తమ బంధానికి అడ్డుగా ఉన్న భర్తను లేపేస్తే.. తమకు అడ్డుఉండదని కోటేశ్వరరావుతో కలిసి ప్లాన్ చేసింది వెంకటలక్ష్మి.. తమ ప్లాన్‌లో భాగంగా కోటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడుతూ అన్నయ్య అంటూ భర్త పృథ్వీరాజ్‌కు పరిచయం చేసింది వెంకటలక్ష్మి.. అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి ప్రణాళికలు వేశారు.. తెనాలి వచ్చి మద్యం తాగుదామంటూ పృథ్వీరాజ్ ను బయటకు తీసుకెళ్లిన కోటేశ్వరరావు.. ఫుల్లుగా మద్యం తాగిన తర్వాత కత్తితో పొడిచి.. రాయితో తలపై కొట్టి హత్య చేశాడు.. మొదట హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు.. ఇదే సమయంలో.. పృథ్వీరాజ్ తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కోడలిపైనే అనుమానం ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రంగంలోకి దిగిన పోలీసులు.. సెల్ ఫోన్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేశారు.. విచారణ జరపగా.. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. భార్య అసలు హంతకురాలని తేల్చారు.

# భూములిచ్చిన రైతుల త్యాగాలు మరువలేనివి


ఐదు సంవత్సరాలుగా నలిగిపోయారని.. రోడ్ల మీదకు వచ్చి, ముల్లకంచెలపై కూర్చొని, పోలీసులు లాఠీ దెబ్బలు తిని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. 2000 రైతుల ప్రాణాలు కోల్పోయాయని చెప్పారు. రైతులు నలిగి బాధపడి, తమ కన్నీళ్లు తుడిచేవారు ఉన్నారా? అని చాలామంది మహిళలు రైతులు ఆ రోజుల్లో తను అడిగిన సన్నివేశాన్ని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణం పునప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో మీరు పడ్డ బాధలు, మీరు తిన్న లాఠీ దెబ్బలు, మీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన



పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లు పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు- కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు.అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు.

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్టులకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదేలే అన్నారు. గత ప్రభుత్వం దొంగకేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని.



రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్ అన్నారు.

## మళ్ళీ క్రికెట్‌లో అడుగుపెట్టనున్న కపిల్ దేవ్!!



అడుగుపెట్టనున్నారు. ఆయన రాబోయే T20 ముంబై లీగ్ 2025 సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని వారాల ముందే ఈ ప్రకటన అధికారికంగా వెలువడింది. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకరిగా పేరు పొందిన కపిల్ దేవ్, ఇప్పుడు తన అనుభవాన్ని, ప్రభావాన్ని ముంబై క్రికెట్‌కు అందించబోతున్నారు. ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, "సోబో ముంబై ఫాల్కన్స్ తమ తొలి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారితో కలిసి ఉండటం నాకు గౌరవంగా ఉంది" అంటూ భావోద్వేగంగా స్పందించారు. సోబో ముంబై ఫాల్కన్స్ యజమాని అమీత్ హెచ్ గధోక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ, కపిల్ దేవ్ జట్టులో చేరటం వల్ల వారి జట్టుకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. "అతని అద్భుతమైన వారసత్వం, అపారమైన అనుభవం జట్టుకు మార్గనిర్దేశక శక్తిగా మారుతాయి" అని పేర్కొన్నారు. 20 ముంబై లీగ్ మూడవ ఎడిషన్ ఈ నెల మే 26 నుంచి ప్రారంభమై జూన్ 8 వరకు ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు మొత్తం 20 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇప్పటికే రోహిత్ శర్మను ఈ లీగ్‌కు బ్రాండ్ ఫేస్‌గా ఎంపిక చేయగా, సూర్యకుమార్ యాదవ్, అజింక్య రహానే, శార్దూల్ ఠాకూర్, శివం దుబే, పృథ్వీ షా వంటి భారత క్రికెట్ స్టార్ ప్లేయర్లు లీగ్‌ను మరింత రంజకంగా మార్చనున్నారు.ఈ టోర్నమెంట్ మొత్తం జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారమవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులందరికీ ఇది ఒక క్రికెట్ పండుగగా మారనుంది. కపిల్ దేవ్ లాంటి దిగ్గజం మళ్లీ క్రికెట్‌కు దగ్గరయ్యారు అనడం సంతోషకరం. ఇది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచే అవకాశముంది.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ అప్రమత్తం

తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్ ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.



## ప్రధానికి స్వాగతం పలకడం అదృష్టం: నాగబాబు

**అమరావతి, మే 2 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖించేందుకు, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేసిన గౌరవ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి స్వాగతం పలకడం నా జీవితంలో ఒక గొప్ప అనుభూతి అని ఎమ్మెల్సీ, జనసేన నేత నాగబాబు అన్నారు. ప్రధాని మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రజల తరపున మరొక్కమారు కృతజ్ఞతా పూర్వక స్వాగతం పలకడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. దేశం శ్రేయస్సు కోసం తన వయసును కూడా లెక్క చేయకుండా ఆయన పని చేస్తోన్న తీరు మనందరికీ స్ఫూర్తిదాయకం. అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడికి గురవుతున్నప్పటికీ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తోన్న ప్రధాని నరేంద్ర మోడీకి ఎల్లవేళలా సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్షు లభించాలని ఆశిస్తున్నట్లు నాగబాబు వెల్లడించారు.

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు- ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

## అమరావతి వేదికపై ఆసక్తికర సన్నివేశం

**అమరావతి, మే 2 :** అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడుక అమరావతిలో పెద్దెతున్న జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ హాజరయ్యారు. అమరావతిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఏర్పాటు చేసిన సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా..పవన్ ప్రసంగించారు. అనంతరం ప్రధాని మోడీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలిచారు. దానితో ప్రధాని మోడీ ఎందుకు పిలిచారో తెలియని పవన్ కళ్యాణ్ హడావిడిగా ఆయన దెగ్గరికి వచ్చారు. ఆ తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను పవన్ కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు విరబూశాయి. మొదట మోడీ చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి ఆయన కూడా నవ్వేశారు. ఆ తర్వాత మోడీకి రెండు చేతులతో నమస్కరించి నవ్వుతూ తన కుర్చీలో కూర్చున్నాడు పవన్ కళ్యాణ్. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన మసీదుల మూత

సహా అనేక భవనాలను కూల్చేశారు. శ్రావస్తిలో గుర్తింపు లేని 41 మదర్సాలను మూసేశారు. రెవెన్యూ కోడ్‌లోని సెక్షన్ 67 ప్రకారం, ఇండో-నేపాల్ సరిహద్దు నుండి 15 కిలోమీటర్ల వ్యాసార్థంలో శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలతో సహా 139 అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించినట్లు- అధికారులు తెలిపారు. బహ్రైచ్ జిల్లాలో, రుపైడిహా, మోతీపూర్ వంటి సరిహద్దు ప్రాంతాలలో కూడా ఇలాంటి చర్యలు కొనసాగుతున్నాయి.

## అఘోరి శ్రీనివాస్‌కు 14రోజుల రిమాండ్

నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

# పేదల సొంతింటి కల సాకారమయ్యేదెన్నడో.?

- అర్హులకు దరిచేరని ఇందిరమ్మ ఇండ్లు
- లబ్ధిదారుల ఎంపికలో అనర్హులు
- నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- ఇందిరమ్మ కమిటీలదే ఇష్టారాజ్యం






స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు పైబడుతున్నా ఆర్థికంగా ఎదుగుబొదుగు లేక కొన్ని నిరుపేద కుటుంబాలు ఇంకా పూరి గుడిసెల్లోనే కాపురాలను వెళ్లదీస్తున్నాయి. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలోనైనా ప్రజా ప్రభుత్వంలోనైనా తమకు మేలు జరగక పోతుందా అనే ఆశతో ఎదురు చూశారు... తీరా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు మండలంలో పలు గ్రామాలలో గుడిసె వాసుల దరిచేరటం లేదు.. దీంతో నిరుపేదైన అభాగ్యులు, భర్త లేని ఒంటరి మహిళలు లబోదిబోమంటూ మీడియా ముందు మర్కోడు గ్రామస్తులు శుక్రవారం ఆరోపించారు.

- ఆళ్లపల్లి, మే 2 (నినాదం న్యూస్)

పేదోడి సొంతింటి కల సహకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గుడిసె వాసుల దరిచేరేటంటుంది. మండలంలో మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో పలు గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలు తీవ్ర అవకతవకలు చేసుకుంటున్నాయన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అర్హులైన పలువురు గ్రామస్తులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి... ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక విషయంలో గ్రామాల్లో రాజకీయరంగు పులుముకుంటుందని, నాయకులు కార్యకర్తలు ముందస్తుగా ఇందిరమ్మ ఇల్లు పెట్టుకుంటున్నారని ఆరోపణలు బలంగా గ్రామస్తుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇక నిరుపేదలకు ఏ న్యాయం జరుగుతుందని... ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన అంటే ఇదేనా అని పలువురు బహిరంగా విమర్శిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరుగుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారి పోతుంది. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వం చెబుతున్న నిబంధనలు ఏమి అమలు జరగటం లేదు. దీంతో అసలైన నిరుపేదలకి న్యాయం జరిగే పరిస్థితి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో దారిద్ర రేఖకు దిగువనున్న ఒంటరి మహిళలు, వికలాంగులను, వితంతువులను గడ్డి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికి హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను మొదటి ప్రాధాన్యత క్రమంలో గుర్తించి ఎంపిక చేయాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ ఇందిరమ్మ కమిటీ సభ్యుల చెవులకు ఎక్కటం లేదన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ప్రభుత్వం చెబుతున్న మాటలు పెడచెవిన పెడుతూ.. మండలంలోని మర్కోడు పరిధిలో కొన్ని గ్రామాలలో ఓ పక్క అర్హులైన వారికి పెడుతూ మరో పక్క నాయకులు కార్యకర్తలు పేర్లు పెట్టుకుంటూ, రేషన్ కార్డు లేని వారికి పెట్టుకుంటూ భుజాలు కొట్టుకుంటున్నారని ప్రజల ఆరోపణలు ఏకరవు పెడుతున్నారు. కొనసాగుతున్నట్లు సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇందిరమ్మ కమిటీ సభ్యుల వ్యవహార శైలి మూలంగా పలు గ్రామాల్లో చేతివృత్తులు చేసుకొని తమకున్న గుడిసెల్లో నివాసం ఉంటున్న లేదా అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్న వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పలువురు గ్రామస్తులు కీసరి వెంకటమ్మ, బూరుగడ్డ రజిత, సిరికొండ దేవి, వగలబోయిన అశ్విని, సందిగామ ఉపేంద్ర, కీసరి నరసమ్మ, దొడ్డి భారతమ్మ ఆరోపించారు.

### లబ్ధిదారునిగా గుర్తించలేదు – కీసరి వెంకటమ్మ



ఇందిరమ్మ ఇంటి కోసం అధికారులు ఇంటింటి సర్వే చేసి వెళ్లారు. ప్రజల ముందు ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వం నుండి వచ్చినటువంటి లిస్ట్ పేర్లు అధికారులు చదివారు. నా పేరు వచ్చింది. కానీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నన్ను లబ్ధిదారునిగా గుర్తించలేదు. పగిలిపోయిన రేకులు పెట్టి కింద జీవనం సాగిస్తూ నేను ఒంటరి మహిళను నా భర్త చనిపోయాడు. కొడుకు కూతురితే రెక్కల మీద కష్టపడి కూతురికి పెళ్లి చేశాను. కొడుకు గత సంవత్సరం వివాహ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్ కావడంతో వికలాంగుడయాడు. అలా కూడా గుర్తించి మాకు ఇందిరమ్మ ఇల్లు కల్పించాలి. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని కోరారు.


శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 28.04.2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1. మహా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ సాలె వెంకటేశ్వర్లు, నివాసం: ఇం.నెం. 5-9-13, గది నెం. 515, 5వ అంతస్తు, తారామండల్ కాంప్లెక్స్, సైఫాబాద్, హైదరాబాద్-500004. 2. సాలె వెంకటేశ్వర్లు తండ్రి శంకరయ్య, వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, కార్యాలయం: మహా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సైఫాబాద్, నివాసం: ప్లాట్ నెం. 29 & 30, ఫీల్ గుడ్ హోమ్స్, గంధంగూడ, హైదర్‌షాకోట, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా-500008. 3. సాలె వెంకటేశ్వర్లు తండ్రి శంకరయ్య, వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, కార్యాలయం: మహా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సైఫాబాద్, నివాసం: పి.నెం: 29 & 30, ఫీల్ గుడ్ హోమ్స్, గంధంగూడ, హైదర్‌షాకోట, రాజేంద్ర నగర్, రంగారెడ్డి జిల్లా-500008. 4. ఎస్. పుణ్యవతి భర్త వెంకటేశ్వర్లు, వయస్సు: 54 సంవత్సరాలు, నివాసం: పి.నెం: 29 & 30, ఫీల్ గుడ్ హోమ్స్, గంధంగూడ, హైదర్‌షాకోట, రాజేంద్ర నగర్, రంగారెడ్డి జిల్లా-500008. 5. సిరసాల వేణుగోపాల్ తండ్రి వెంకట రామయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, నివాసం: పి. నెం. 61 & 62, పి.నెం. 302, హైరైజ్ చలపతి రెసిడెన్సీ, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. | రూ. 49,26,586/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల ఎనభై ఆరు మాత్రమే) |

SECU5TF1802270006 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు సాలె వెంకటేశ్వర్లు తండ్రి సాలె శంకరయ్య, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 28.02.2018, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1983/2018, షాద్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. మహబూబ్‌నగర్ జిల్లా, కొత్తూర్ మం॥, ఇన్ముల్‌నర్వ గ్రామం & గ్రామపంచాయతీ, జె.పి. టౌన్‌షిప్ వద్ద సర్వే నెంలు. 227/యుయు & 192/ఎ/1 లలోని 400 చ॥గ॥ల విస్తీర్ణము ప్లాట్ నెం. 801, 400 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 802, 400 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 803, 400 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 806, 400 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 807, మొత్తం కలిపి 2000 చ॥గ॥లు లేదా 1673 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన భూమి యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్ నెంలు. 801, 802 & 803: తూర్పు: ప్లాట్ నెం. 804, పడమర: ప్లాట్ నెం. 800, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 806, 807 & 808.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్‌ఎఫ్‌ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్‌ఎఫ్‌ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: ఇన్ముల్‌నర్వ
తేది: 28.04.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థినులకు సన్మానం




**వనపర్తి ప్రతినిధి, మే 2 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర జిల్లా స్థాయి మార్కులు సాధించిన విద్యార్థినిలకు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ శుక్రవారం శాలువా బొకేలతో సత్కరించారు. స్కాలర్స్ కళాశాలలో ఇంటర్ విద్యార్థినిలు రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధించి వనపర్తికి మంచి పేరు తెచ్చిపెట్టారు. డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి మనమరాళ్ళు అనన్య 578, అక్షయ 539 మార్కులు సాధించి 30 వ వార్డుకు, వనపర్తికి కీర్తి తెచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను అభినందించి వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేట్ కాలేజీలు, స్కూళ్లకు దీటుగా వనపర్తిలో కళాశాలలు స్కూళ్లు విద్యలో పోటీ పడుతున్నాయని, అందులో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీలకు తమ పిల్లలను పంపకుండా వనపర్తి లోని గవర్నమెంట్ లేదా ప్రైవేట్ కాలేజీల్లో మాత్రమే చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు, స్కాలర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, స్టాఫ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు, రామస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకం



**నేరేడుచర్ల, మే02(నినాదం న్యూస్):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో ఎస్.ఎస్.సి. పరీక్షల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ,గురుకుల పాఠశాలల విద్యార్థుకు నేరేడుచర్ల జడ్పిహెచ్ఎస్ లో అభినందన కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి,దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దామరచర్ల ప్రణవి,564 మార్కులతో ప్రథమ స్థానం,చిల్లేపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కామల్లచందు ప్రియ,నిమిషకవి,కీర్తన 563 మార్కులతో సంయుక్తంగా ద్వితీయ స్థానం లో నిలిచారు.టాపర్స్‌గా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు కలిపి రూ.14,000లు నగదు ప్రోత్సాహకాలు వారు అందజేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ,చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారామరెడ్డి,క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి షేక్ యూసుఫ్,పూర్వ అధ్యక్షులు రాచకొండ అంజయ్య,క్లబ్ సభ్యులు సత్యనారాయణ,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,ఉప్పల లక్ష్మారెడ్డి, లాయర్ విశ్వనాథం,వల్లూరి శ్రీనివాసరావు,వెంకట్ రెడ్డి,బసవ కోటేశ్వరరావు,తక్కలపల్లి నాగార్జున,ఉపాధ్యాయులు శౌరి,రషీద్ ఖాన్,నాగేష్,అనంతరెడ్డి,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం

**నేరేడుచర్ల, మే02 (నినాదం న్యూస్):** మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన యడవల్లి మహేష్ బాబు తల్లిదండ్రులు యడవల్లి సైదులు,ప్రమీల కొంతకాలం క్రితం చనిపోయారు.అనాథ



అయిన మహేష్ బాబుకి గ్రామంలోని యువత జీడిమెట్ల రవి,భార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు పరిస్థితిని తెలిపి వారి ఫోన్ పే గూగుల్ పే ద్వారా రూ.34 వేలను దాతల సహకారంతో శుక్రవారం మహేష్ బాబుకు అందజేశారు.మహేష్ బాబు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్ మీడియట్ ఎం.పీ.సీ ఫస్ట్ ఇయర్ లో 447/470 మార్కులతో పాసయ్యాడు.దాతలకు భార్గవ్ సైదులు,జీడిమెట్ల రవి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నందమూరి బాబురావు,మట్టపల్లిరావు, ఇంజమూరి వెంకటయ్య,సిద్ధపంగ సైదులు,పెండెం హరిబాబు, అల్వాల శ్రీధర్,సిద్ధపంగా సైదులు,కోడి పవన్,వెంకట నర్సు,ఏసు, రాహుల్, భుజంగరావు, నరసింహారావు పాల్గొన్నారు.

# టీం వర్క్‌తోనే అభివృద్ధి సాధ్యం






- ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల


**ఖమ్మం, మే 02(నినాదం న్యూస్):** ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డీఓకు సూచించారు. వైద్య కళాశాల, సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు. ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. పాలన పరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు బృందంగా పనిచేస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన వసతులు కల్పించవచ్చని అన్నారు. భారత దేశంలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, సీఎం రేవంత్ రెడ్డి సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ స్టేడియం, మినీ స్టేడియం నిర్మాణాలకు కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. 1979-80 రోజులలో 400 మీటర్ల పరుగు పందెంలో తాను పాల్గొన్నానని ఎంపీ గుర్తు చేశారు. గతంలో మన దగ్గర సింథటిక్ ట్రాక్ ఉండేది కాదని, బొగ్గుతో తయారు చేసిన ట్రాక్ పై అభ్యాసం చేసే వారమని అన్నారు. సింథటిక్ ట్రాక్ పై పరుగు కోసం మంచి శిక్షణ అవసరం అవుతుందని ఎంపి అధికారులకు సూచించారు. హాకీ క్రీడ కోసం ట్రాక్ ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని, నేడు అదే స్టేడియంలో మంత్రివర్యులు వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు, సౌకర్యాలు లేవని అన్నారు. క్రీడాకారుల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వాలీబాల్ గ్రౌండ్ నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలు కూడా పరిశీలించి త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.

ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఇటీవల నిర్వహించిన సి.ఎం. కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలలో ఎక్కువ పతకాలు సాధించిన సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.అంతకుముందు ఐటీ హబ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామాన్ని పోలీసు అధికారులు.. నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరీధర్ సూచన

**వనపర్తి ప్రతినిధి, మే 2 (నినాదం న్యూస్):** వ్యాయామాన్ని జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా






కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా వనపర్తికి చెందిన ప్రముఖ వైద్యులు ఎల్. మురళీధర్ తో ఆరోగ్య సమస్యలు, జాగ్రత్తల గురించి పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యాయామం చేసి ఆరోగ్యవంతమైన పోలీసుగా ప్రజలకు భరోసా కల్పిస్తూ బాధ్యతగా నిలవాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. వ్యాయామం లేని మానవుడు ఈ సమాజంలో అనేక రోగాలబారిన పడుతూ చిన్నతనంలోనే షుగర్, బీపీ, థైరాయిడ్, రకరకాల వ్యాధులతో మానవుని జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరు వ్యాయామంపైన శ్రద్ధ పెట్టాలని, మార్నింగ్ వాకింగ్, ఈవెనింగ్ వాకింగ్ ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాల అనారోగ్యాలకు గురవుతున్నారని చెప్పారు. ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అలాగే వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగాను మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని, వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని పేర్కొన్నారు. మనం తీసుకునే అన్ని రకాల ఆహారపదార్థాలలో కల్తీ ఉంటుందని, వాటిని నివారించాలని సూచించారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్యభద్రతను సద్వినియోగం చేసుకోవాలని, 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అకాలవర్షాల నష్టాలను తగ్గించవచ్చు

- అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి తుమ్మల, ఎంపీ



**ఖమ్మం, మే 02(నినాదం న్యూస్):** పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తుది జాబితా తయారుచేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

**పెద్దపల్లి, మే 02(నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తుది జాబితా రెండు రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై



సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడతలో పాలకుర్తి మండలానికి 594,అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, రెండు రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు.ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అమరావతి అద్భుత నగరం కావాలి !

సంపాదకీయం

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగా కుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడిరది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్దిలో పెనవేసుకుపోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టిపోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్‌కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# తారెత్తిస్తున్న ఎండలు

## బయటకు రావడానికే జంకు

నిజామాబాద్: జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్‌ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్ సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

# ఉగ్రవాదులకు ఊతమిస్తున్నది నిజమే

## రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలకు భుట్టో సమర్థన

ఇస్లామాబాద్: పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించింది నిజమేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడంలో పాకిస్తాన్ ప్రమేయం ఉందంటూ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై స్పందించిన భుట్టో ఈమేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ చరిత్ర తీవ్రవాదంతో ముడిపడి ఉందన్నది నిజమేనని అన్నారు. దాని ఫలితంగా దేశం నష్టపోయిందని.. ఆ తర్వాత పలు సంస్కరణలు చేపట్టామని భుట్టో అన్నారు. పాకిస్తాన్ కు ఉగ్రవాదంతో సంబంధాలు ఉన్నాయన్నది రహస్యంగా భావించట్లేదని.. ఉగ్రదానికి మద్దతు ఇవ్వడం ద్వారా పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు భుట్టో. ఉగ్రవాదం తాలూకు ప్రభావాన్ని ఇప్పటికీ అనుభవిస్తున్నామని అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకున్నామని.. ఫలితంగా సంస్కరణలు చేపట్టామని అన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ శాంతి కోరుకుంటు–దని.. భారత్ రెచ్చగొడితే యుద్ధానికి సిద్ధమేనని అన్నారు భుట్టో. పాకిస్తాన్ శాంతియుత దేశమని, ఇస్లాం శాంతియుత మతమని అన్నారు భుట్టో... తాము యుద్ధం కోరుకోవడం లేదని.. కానీ ఎవరైనా సింధుపై దాడి చేస్తే, వారు యుద్ధానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. మేము యుద్ధ ఢంకా మోగించము కానీ.. రెచ్చగొడితె మాత్రం పాకిస్తాన్ గర్జన భయంకరంగా ఉంటుందని అన్నారు.

# యుద్ధం నీడ తొలగితేనే శాంతి

భారతదేశంలో నక్సలిజాన్ని శాంతిభద్రతల సమస్యగా చూస్తున్న ప్రభుత్వాలు ఆయుధానికి ఆయుధంతోనే సమాధానం చెబుతామనే ధోరణిని అవలంభిస్తున్నాయి. అంతరాలు లేని సమాజాన్ని కాంక్షించే కమ్యునిస్టులు వర్గపోరాటమే గీటురాయిగా తమ ఆచరణను నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీగా మావోయిస్టు పార్టీ ఎంచుకున్న సాయుధ పంథా పాలకవర్గాలకు సంకటంగా మారింది. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కడమనేది నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని నమ్మే మావోయిస్టులు ప్రజల్ని విప్లవం భాగంచేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. అది నక్సల్బరీ నుంచి మొదలై ఇవాళ దండకారణ్యంలో నడుస్తున్న జనతన సర్కార్‌ల వరకు కనిపిస్తున్న ఆచరణ. కానీ అర్థ శతాబ్ధంపైబడిన ఆచరణలో విప్లవోద్యమం ఎన్నో ఎగుడుదిగుడులను చూడాల్సి వచ్చింది. అదే సమయంలో విప్లవోద్యమం అందించిన వర్గస్పృహతో దేశ అట్టడుగు ప్రజలు సాధించుకున్న విజయాలూ ఎన్నో ఉన్నాయి. దొరలు, భూస్వాములు, పెత్తందార్లు అకృత్యాలను ఎదిరించి నిలబడ్డారు.తెలంగాణలాంటి ప్రాంతాల్లో ప్రతి గ్రామం విప్లవోద్యమ ప్రభావంలోనే ఉండేదంటే నక్సలైట్లపట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని అర్థం చేసుకోవచ్చు. భూస్వాముల దోపిడీ మొదలు విద్య, వైద్యం, వ్యవసాయం, మద్య నిషేధంలాంటి ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో విప్లవోద్యమం కీలక పాత్ర పోషించింది. పేదలకు భూములు పంచడంతోపాటు వ్యవసాయం కోసం పెద్ద పెద్ద చెరువులను తవ్వించడం, పాఠశాలలు నిర్మించడంలాంటి ఎన్నో కార్యక్రమాలను విప్లవోద్యమం నిర్వహించింది. ప్రత్యామ్నాయ ప్రజా పాలన నిర్మితమవుతున్న దశలో ప్రభుత్వాలు విప్లవోద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాయి. దీంతో విప్లవోద్యమ ప్రాంతాలు నిత్యం రక్తసిక్తమవుతూ తెలుగు నేల ఎర్రబారింది. కులాధిరిత భూస్వామ్యంపైనే కాదు, దేశ సంపదను లూటీ చేస్తున్న పెట్టుబడిపైనా విప్లవోద్యమం తమ పోరాటాన్ని ఎక్కుపెట్టింది. దేశ సహజ వనరులను కబ్జాచేయాలనుకుంటున్న కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా నిలబడింది. దీంతో ప్రజల సంపదను దోచుకోవాలనుకుంటున్న దోపిడీదొంగలకు విప్లవోద్యమ నిర్మూలన అనివార్యమైంది. అందుకు ప్రభుత్వాలు అండగా నిలవడంతో విప్లవోద్యమ నిర్మూలన కార్యక్రమం యుద్ధం స్థాయికి చేరింది. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి పీపుల్స్‌వార్ పార్టీ దండకారణ్యంలోకి ప్రవేశించింది. అక్కడ ఆదివాసీల్లో ఆదివాసీలుగా కలిసిపోయారు విప్లవకారులు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న దండకారణ్య ప్రాంతంలో అపారమైన ఖనిజ సపంద ఉంది. ఈ ఖనిజ సందపపై టాటా, జిందాల్, మిట్టల్, వేదాంతలాంటి బడా కార్పొరేట్ కంపెనీలు కన్నేశాయి. ఈ కార్పొరేట్ సంస్థల వనరుల దోపిడీకి వ్యతిరేకంగా దశాబ్దాలుగా ఆదివాసీలు పోరాడుతున్నారు. ఈ పోరాటానికి మావోయిస్టులు అండగా నిలవడంతో మావోయిస్టుల నిర్మూలన కోసం భారత ప్రభుత్వం పూనుకుంది. మావోయిస్టు ఏరివేత పేరుతో అడవి నుంచి ఆదివాసీలను గెంటివేసి కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ పరిచే వ్యూహంతో విప్లవోద్యమ నిర్మూలన కార్యక్రమాన్ని దశాబ్దాలుగా భారత ప్రభుత్వం అమలు చేస్తోంది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సాల్వాజుడుంలాంటి ప్రైవేటు సాయుధ ముఠాను రూపొందించి ఆదివాసీలకు వ్యతిరేకంగా ఆదివాసీలను నిలబెట్టే ప్రయత్నం చేసింది. తరువాతి కాలంలో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో విప్లవోద్య నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టింది. క్రమంగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ రెండోదశ, ఆపరేషన్ ప్రహార్, ఆపరేషన్ సమాధాన్ ఇలా ఎప్పటికప్పుడూ కొత్త వ్యూహాలతో విప్లవోద్యమంపై యుద్ధాన్ని కొనసాగిస్తోంది. కానీ ప్రజాబలంతో ప్రభుత్వ యుద్ధనీతిని ఎదిరించి విప్లవోద్యమం పురోగమిస్తూ ఉంది. ఈ నేపథ్యంలో గత జనవరిలో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది అంతిమ యుద్ధంగా ప్రకటించిన ప్రభుత్వం 2026 మార్చ్ నాటికి విప్లవోద్యమం పూర్తిగా అంతమవుతుందని ప్రకటించింది. అందుకోసం లక్షలాదిగా పారా మిలిటరీ బలగాలను ఉపయోగిస్తోంది. దండకారణ్యంలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక క్యాంపును ఏర్పాటు చేసి, ఆదివాసీ గ్రామాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. మావోయిస్టుల అనుపానులు కనిపెట్టేందుకు డ్రోన్‌లను ప్రయోగిస్తున్నారు. డ్రోన్‌ల ద్వారా, హెలికాఫ్టర్ల ద్వారా బాంబులు వదులుతూ దండకారణ్య ప్రాంతంలో యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. తమ కాళ్లకింది నేలను కోల్పోవడానికి సిద్ధంగా లేని ఆదివాసీలను పట్టుకొని నక్సలైట్ల పేరుతో కాల్చిచంపుతుండడం పరిపాటిగా మారింది. గడిచిన నాలుగు నెలల వ్యవధిలోనే వందలాది మంది మావోయిస్టులు, ఆదివాసీలను హత్యచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తంగా ఈ వాతావరణం ప్రజాస్వామిక వాదుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ఆదివాసీల పాలిట ముప్పుగా పరిణమిస్తోందని హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నక్సలిజాన్ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యగా చూడాలని చాలాకాలంగా హక్కుల కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో స్వంత ప్రజలపైనే ప్రభుత్వం యుద్ధం చేయడం సరైందికాదని వాదిస్తున్నారు. అయినా ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కితగ్గేందుకు సిద్ధంగా లేకపోవడంతో సమస్య పరిష్కారానికి శాంతి చర్చల ప్రతిపాదనను ముందుంచారు. ప్రభుత్వం, మావోయిస్టులు చర్చలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హక్కుల సంస్థలు, ప్రజాస్వామికవాదుల ప్రతిపాదన నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తాము చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అందుకు తగిన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరింది. ఈ విషయంలో ఇటు చత్తీస్‌ఢ్ ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ సానుకూలంగా స్పందించడం లేదు. చర్చల ప్రస్తావన నడుస్తుండగానే తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రె గుట్టలపై మావోయిస్టులు ఉన్నారనే అనుమానంతో దాదాపు 10వేల మందికిపైగా భద్రతాబలగాలను మోహరించింది ప్రభుత్వం. ఇది అతి పెద్ద ఆపరేషన్ అనీ, భారీ విషయాన్ని సాధిస్తామని తాజాగా చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు ప్రభుత్వంపై చర్చల కోసం ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆదివాసీ హననంగా పరిణమించిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది న్యాయమైన డిమాండ్. ఈ డిమాండ్‌కు ప్రజాతంత్రవాదులందరి మద్దతు అవసరం. ఆదివాసీ సమాజాన్ని కాపాడుకునేందుకు శాంతి చర్చలకు సిద్ధమవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి. నిజానికి శాంతి చర్చల ప్రస్తావన ఇప్పుడే తొలిసారి వినిపించడం లేదు. గడిచిన ఆరు దశాబ్దాల్లో అనేకసార్లు చర్చల పస్తవన తెరమీదికి వచ్చింది. కానీ, ఆచరణలోకి వచ్చింది మాత్రం 2004లోనే. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు విప్లవ పార్టీలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. నేరుగా విప్లవ పార్టీల ప్రతినిధులే ప్రభుత్వ పెద్దలతో పలు అంశాలపై చర్చించిన అనుభవం ఉంది. చర్చల నేపథ్యంలో దాదాపు ఆరు నెలల కాలం ఇరు పక్షాలు కాల్పుల విరమణ ప్రకటించాయి. చర్చల తరువాత ప్రభుత్వం వైపు నుంచి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినా కొంతకాలం పాటు క్షేత్రస్థాయిలో శాంతియుత వాతావరణం ఏర్పడడానికి అది దోహదపడింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న యుద్ధవాతారణం నేపథ్యంలో ప్రభుత్వం శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. శాంతి చర్చలు – గత అనుభవాలు :పౌర స్పందన వేదిక కృషితో 2001లో ప్రభుత్వం, సీపీఐ(ఎం–ఎల్) పీపుల్స్ వార్ పార్టీకి మధ్య చర్చల ప్రతిపాధన ముందుకు వచ్చింది. పీపుల్స్ వార్ తరుపున మధ్యవర్తులుగా వ్యవహరించేందుకు వరవరరావు, గద్దర్, కల్యాణరావు ముందుకు వచ్చారు. కానీ ఆ ప్రయత్నాలు ముందుకు సాగేలా చంద్రబాబు ప్రభుత్వం చొరవచూపలేదు. ఈ నేపథ్యంలో 2004 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నక్సలైట్లతో చర్చల అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చింది. ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చర్చల అంశం తెరమీదకు వచ్చింది. పౌర స్పందన వేదికతో పాటు హక్కుల సంస్థలు, ప్రజాస్వామికవాదుల చొరవతో పీపుల్స్ వార్ పార్టీ చర్చలకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. సీపీఐ (ఎం– ఎల్) జనశక్తి పార్టీ కూడా చర్చలకు ముందుకు రావడంతో రెండు పార్టీలతో చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించింది.అయితే ఈ ప్రక్రియ అంత సులభంగా సాగలేదు. చర్చలకు రావాలంటే ముందే ఆయుధాలు వీడాలనే పీఠముడిని ముందు పెట్టింది ప్రభుత్వం. కానీ అందుకు విప్లవ పార్టీలు అంగీకరించలేదు. చర్చలకు సానుకూల వాతావరణం కల్పించడమంటే ఆయుధాలు వీడడం కాదని, తాత్కాలిక కాల్పుల విరమణ ద్వారా ఇరు పక్షాలు చర్చించుకునే అవకావం ఉంటుందని ప్రతిపాదించాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వంతో పాటు విప్లవ పార్టీలు కూడా కాల్పుల విరమణ ప్రకటించాయి. చర్చల తేదీలు, ఎజెండా అంశాలు, మధ్యవర్తులు ఇతరత్రా అంశాలపై జరిగిన పరస్పర సంప్రదింపుల తరువాత 2004 అక్టోబర్‌లో శాంతి చర్చలకు వచ్చేందుకు విప్లవ పార్టీలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వేదికగా సెప్టెంబర్ 30న నిజాం కాలేజ్ గ్రౌండ్స్‌లో పీపుల్స్ వార్, జనశక్తి పార్టీలు భారీ బహిరంగసభ నిర్వహించాయి. ఈ సభావేదిక నుంచే ప్రజల కోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించాయి. శాంతి, దున్నే వారికే భూమి లాంటి అంశాలను ఈ వేదిక నుంచి వినిపించాయి. శాంతి చర్చల్లో పాల్గొనేందుకు 2004 అక్టోబర్ 11న పీపుల్స్‌వార్ అప్పటి ఏపీ కార్యదర్శి రామకృష్ణ, ఏఓబి కార్యదర్శిగా సుధాకర్, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గణేశ్‌తో పాటు జనశక్తి రాష్ట్ర కార్యదర్శి అమర్, రాష్ట్రకమిటీ సభ్యుడు రియాజ్ నల్లమల నుంచి మైదానంలోకి వచ్చారు. ఐదుగురు నాయకులతో పాటు దాదాపు మంది పీపుల్స్ వార్ నుంచి 20మంది, జనశక్తి నుంచి 10మంది నక్సలైట్లు తమ నాయకులకు రక్షణగా వచ్చారు. అదేరోజు గుత్తికొండ బిలం వద్ద చారుమజుందార్ స్థూపావిష్కరణలో పాల్గొని అక్కడకు వచ్చిన వేలాది మందిని ఉద్దేశించి విప్లవ పార్టీ నేతలు ప్రసంగించారు. అది మొదలు మొదటి దశ చర్చలు ముగిసేనాటి వరకు నిత్యం వేలాది మంది విప్లవ పార్టీ నేతలకు కలిసేందుకు హైదరాబాద్‌కు వచ్చేవారు. హైదరాబాద్‌లోని మంజీరా గెస్ట్‌లో పీపుల్స్‌వార్, జనశక్తి పార్టీ ప్రతినిధులకు మకాం ఏర్పాటు చేశారు. వారిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు నిత్యం వందలాది మంది అక్కడకు వచ్చేవారు. కుటుంబ సమస్యలు మొదలు, భూ సమస్యలు, రాజకీయ సమస్యల వరకు ఇలా గుట్టలు గుట్టలుగా ఫిర్యాదులు వచ్చేవి. విప్లవ పార్టీ నేతల్ని కలిసిన ప్రజా సంఘాల నేతలు ప్రత్యేక తెలంగాణ, కుల సమస్య లాంటి అంశాలను చర్చించారు. 2004 అక్టోబర్ 13న మంజీరా గెస్ట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలోనే పీపుల్స్ వార్ ప్రతినిధులుగా హాజరైన రామకృష్ణ, సుధాకర్ సీపీఐ(ఎం– ఎల్ పీపుల్స్ వార్, ఎంసీసీ విలీనాన్ని గురించి ప్రకటించారు. తాము చర్చల్లో సీపీఐ (మావోయిస్టు) పార్టీ తరుపున పాల్గొంటున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 15 నుంచి 18 వరకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ప్రభుత్వ ప్రతినిధులు, విప్లవ పార్టీల నేతలు, మధ్యవర్తుల సమక్షంలో చర్చలు జరిగాయి. పీపుల్స్ వార్ నేతలు రామకృష్ణ, సుధాకర్, గణేశ్; జనశక్తి నేతలు అమర్ , రియాజ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరుపున మంత్రులు కె జానారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, కోనేరు రంగారావుతో పాటు కేకే, మర్రి శశిధర్ రెడ్డి, పురుషోత్తం రావులాంటి వారు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, నిరుపేదలకు భూమి పంపిణీ, ప్రపంచ బ్యాంకు విధానాలు, రాయలసీమ అభివృద్ధికి ప్యాకేజీ, మద్య నిషేదం ఇలా పలు అంశాలు చర్చకు ఉన్నప్పటికీ మొదటి దశలో భూసంస్కరణల మీదే ప్రధాన చర్చ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఆధీనంలో, ప్రైవేట్ యాజమాన్యాల ఆక్రమణల్లో కోటి 20 లక్షల ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని భూమిలేని దళిత కుటుంబాలకు మూడెకరాల చొప్పున పంపిణీ చేయాలని విప్లవ పార్టీలు ప్రతిపాదించాయి. అందుకోసం భూ కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించాయి. ప్రభుత్వం అందుకు అంగీకరించడంతో పాటు గాంధీ జయంతి సందర్భంగా మిగులు భూమి పంపణి ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. అందుకోసం అప్పటి ఉప ముఖ్యమంత్రి కోనేరు రంగారావు నేతృత్వంలో భూ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కానీ మొదటి దశ చర్చల తరువాత ప్రభుత్వం కాల్పుల విరమణను ఉల్లంఘించి ఏకపక్ష కాల్పులకు తెరతీసింది. 2005 జనవరి 8న కర్నూలులో లక్ష్మి ఎన్‌కౌంటర్‌తో మళ్లీ ఎన్‌కౌంటర్ల ప్రక్రియ ప్రారంభమైంది. జనవరి నెలలోనే వరంగల్‌లో జనక్తి నేత రాజిరెడ్డి, సిరిసిల్లలో నరేష్‌తో పాటు మరొకరిని కాల్చిచంపారు పోలీసులు. దీంతో అప్పటి వరకు కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్న విప్లవ పార్టీలు రెండో దశ చర్చలకు ప్రభుత్వం సిద్ధంగాలేదని అర్థం చేసుకున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ప్రభుత్వం జనశక్తి పార్టీ తరుపున చర్చల్లో పాల్గొన్న రియాజ్‌ను 2005 జూన్ 30న హైదరాబాద్‌లో పట్టుకొని మర్నాడు తెల్లవారుజామున కరీంనగర్‌లో కాల్చిచంపింది. శాంతి చర్చల ప్రతినిధినే చంపడంతో రెండోదశ చర్చల అంశం అక్కడితో సమసిపోయింది. తరువాత యూపీఏ అధికారంలో ఉన్న సమయంలో స్వామి అగ్నివేశ్ ద్వారా చర్చల ప్రస్తావన ముందుకు వచ్చినా, మావోయిస్టు పార్టీ అప్పటి అధికార ప్రతినిధి ఆజాద్ ఎన్‌కౌంటర్‌తో ఆ ప్రక్రియ ఆగిపోయింది.ఇరవై ఏళ్ల తరువాత మళ్లీ చర్చల ప్రస్తావన సీరియస్‌గా ముందుకు వచ్చింది. దేశ వ్యాప్తంగా మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలనే డిమాండ్ వినిపిస్తోంది. తాజాగా పలు రాజకీయ పార్టీలు కూడా ఈ విషయంలో ముందుకువచ్చాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కూడా మావోయిస్టులతో చర్చలు జరపాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎం– ఎల్) న్యూడెమొక్రసీ, మాస్‌లైన్, తెలంగాణ జన సమితి, రెవెల్యూషనరీ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా లాంటి రాజకీయ పార్టీలు ఈ డిమాండ్‌ను బలంగా వినిపిస్తున్నాయి. సాయుధపోరాటాన్ని నమ్మిన విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో రాజ్యాంగాన్ని నమ్మే ప్రభుత్వం అప్రజాస్వామిక పద్ధతులను అనుసరించడం హర్షనీయం కాదు. ఒక పక్షం కాల్పుల విరమణకు, చర్చలకు సిద్ధమతన్న తరువాత కూడా ఏకపక్షంగా దాడులు జరపడం తగదు. ప్రభుత్వ దూకుడు వెనక పెట్టుబడి ప్రయోజనాలు దాగిఉన్నాయనేది స్పష్టంగా అర్థమవుతోంది. కార్పొరేట్ సంస్థలకు దేశ వనరులను దోచిపెట్టేందుకు అడవిని నమ్ముకున్న ఆదివాసీలను, వారికి అండగా ఉన్న విప్లవోద్యమాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం కాలుదువ్వుతోంది.విప్లవోద్యమాన్ని నిర్మూలించడం ద్వారా శాంతి స్థాపిస్తామనే ప్రభుత్వ ప్రకటనలు అర్థరహితమైవి. కాల్పుల విరమణకు ముందస్తు షరతుగా ఆయుధాలు వీడలానే ప్రతిపాదన సరైంది కాదు. నిజానికి ప్రభుత్వ వైఖరి యుద్ధంలో చస్తారో, లేదంటే ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలుస్తారో తేల్చుకోండి అనేలా ఉంది. కానీ విప్లవకారులు సాయుధ పంథాను ఎంచుకోవడం వెనక ఉన్న మౌలిక అంశాలను చర్చించకుండానే ఆయుధాలు వీడమని అనడం అర్థరహితం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇలాంటి ప్రతిపాదనను ముందుంచింది. కానీ చర్చల ప్రక్రియ ప్రారంభమవడానికి ముందు ఇరుపక్షాలు కాల్పుల విరమణ ప్రకటించి అడుగుముందుకు వేయాలనే అంశాన్ని మధ్యవర్తులు ప్రభుత్వానికి అర్థం చేయించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత చర్చల ప్రక్రియను ముందుకు నడిపించాలి. అడవి మీద ఆధారపడి జీవించే లక్షలాది మంది ఆదివాసీలను హత్య చేసేందుకు జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ప్రజలంతా ముక్తకంఠంతో నినదించాలి. యుద్ధవాతావరణం తొలిగితేనే శాంతి చర్చలు సాధ్యమవుతాయని ప్రభుత్వం గుర్తించాలి.

- ముసాఫిర్

# కాశ్మీర్‌లో విస్తృత గాలింపు చర్యలు

## ముస్తాక్ ఇంట్లో విరివిగా సోదాలు

శ్రీనగర్: పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను వేగవంతం చేశాయి. ఇప్పటికే తప్పించుకున్న నలుగురు ముష్కరుల కోసం గాలింపు చేపట్టిన బలగాలు, వారి మూలాలను ఆరా తీస్తున్నాయి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశాయి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గత వారం 60 ఇళ్లపై ఎన్‌ఐఏ బృందాలు దాడులు నిర్వహించాయి. ఈసందర్భంగా మొత్తం ఇప్పటివరకు 1900 మందిని ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్‌ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోంది. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దృశ్యాలు, బాధితులు, గుర్రపుస్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోంది. దీంతోపాటు– దాడి జరిగిన ప్రదేశాన్ని హైరిజల్యూషన్ 3డీ మోడల్‌ను కూడా తయారుచేస్తున్నట్లు– తెలుస్తోంది. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుంది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బృందాలు స్వాధీనం చేసుకొన్నాయి. అంతేకాదు.. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను మొత్తం దర్యాప్తు బృందాలు వెలికితీస్తున్నాయి. బైసరన్ లోయలో పర్యాటకులను హత్య చేయాలన్న పథకాన్ని ప్రాథమికంగా లష్కరే తోయిబా రూపొందించిందని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చింది. దీనికి ఐఎస్‌ఐ ఆపరేటివ్‌లు సాయం చేయగా.. దీనికి పాక్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో తుదిరూపు వచ్చింది. ఈ మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హాషీమ్ ముసా, అలీభాయ్‌లు కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసింది. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన గగనగర్ ఉగ్రదాడితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. ఇకపోతే ?వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దుల



వెంట కాల్పులు జరిపింది. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టింది. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి.. స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవాని కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంకుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోదీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోదీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంకుస్థాపన చేశా.. పదేండ్ల ఏపీ అభివృద్ధికి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ–కి కొత్త అధ్యాయం మొదలవ్వబోతుంది. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కి ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదల్కెనట్లు– చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ– అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు– అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ–, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు– అధికంగా నిధులు కేటాయించాం. గత దశాబ్దంలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70% పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ. 17వేల కోట్లు–సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ–మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను.


**ICICI Home Finance**

**కార్పొరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై – 400 059.
**బ్రాంచ్ ఆఫీస్:** సుప్రియా టవర్స్, 1వ అంతస్తు, డి. నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522002.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారములు ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (H) | | (I) |
| 1 | కాళ్ల మురళి బాబు (రుణగ్రహీత) కాళ్ల మాల్యాద్రి (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నం. LHGTR00001411743 | డి.నెం 60-7-308, మాచిరాజీ వారి వీధి ఓల్డ్ గుంటూరు, రామాలయం దగ్గర, 158, గుంటూరు 522001. | రూ. 39,49,402/- (25 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 26,68,950/- రూ. 2,66,895/- | 13 మే, 25 ఉ.11గం.లు -మ.3 గం.లు | 20 మే, 25 మ.2గం.లు - మ.3 గం.లు | 19 మే, 25 | భౌతికముగా స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **వాల్యూ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **19 మే, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **19 మే, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **19 మే, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా అలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను. తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారిని 9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.

**తేదీ: 03.05.2025, ప్రదేశం: గుంటూరు**
**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**CIN: U65922MH1999PLC120106**


# ప్రపంచ రాజధానుల సరసన అమరావతి

**- అత్యతంత అధునాతన నగర నిర్మాణం : నారాయణ**



**అమరావతి, మే 02(నినాదం):** ఏపీ కలల రాజధాని అమరావతిని తరతరాలు గర్వపడేలా నిర్మిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అమరావతి పునర్నిరమాణ సభలో ఆయన ప్రసంగించారు. పదేళ్ల క్రితం ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పురుడు పోసుకుంది. పునఃప్రారంభం కూడా ఆయన చేతుల మీదుగా జరగడం మన అదృష్టం అని అన్నారు. ప్రపంచంలోనే అగ్రభాగాన ఉన్న 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలనే లక్ష్యంతో 2014–19లోనే రూ.40వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. దాదాపు రూ.9వేల కోట్ల పనులు పూర్తి చేశాం. గత ప్రభుత్వం నిర్వాకంతో గత ఐదేళ్లలో రాజధాని పనులు నిలిచిపోయాయి. అధికారంలోకి వస్తే అమరావతిని పూర్తి చేస్తామని కూటమి తరఫున ఎన్నికల ముందు చెప్పాం. ప్రధాని ఆశీస్సులతో సీఎం చంద్రబాబు సారథ్యంలో మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. ఇచ్చిన హామీ నిలబెట్టు–కుంటాం' అని మంత్రి నారాయణ అన్నారు. గతంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో 29 గ్రామాల్లో 29,373మంది రైతులు కేవలం 58 రోజుల్లోనే ఒక్క సమస్య కూడా లేకుండా 34వేల ఎకరాల భూమిని అమరావతి కోసం త్యాగం చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం. అమరావతి రైతుల త్యాగం వెలకట్టలేనిది. అమరావతి కోసం ఎన్నో త్యాగాలు చేసిన రైతులకు నా పాదాభివందనంఅని అన్నారు.

# విరీరిచ్చింది భూమి కాదు.. రాష్ట్రానికి భవిష్యత్

ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల విరీదుగా రాజధాని నిర్మాణం పున ప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ– సీఎం వపన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో విరీరు పడ్డ బాధలు, విరీరు తిన్న లాఠీ దెబ్బలు, విరీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లు పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు– కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిరది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు.అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు.

# వివాహేతర బంధంతో భర్త హత్య

**- కేసును ఛేదించిన తెనాలి పోలీసులు**


**గుంటూరు, మే 02(నినాదం):** వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి.. పరాయి వ్యక్తి మోజులో పడి కట్టుకున్నవారిని సైతం కాటికి పంపిస్తున్నారు.. ఈ మధ్య కాలంలో ఇలాంటి కేసులు మరీ ఎక్కువగా వెలుగుచూస్తున్నాయి.. తాజాగా, గుంటూరు జిల్లాలోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహిత ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది .. అయితే, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసుల విచారణలో సంచనల అంశాలు వెలుగు చూశాయి.. పోలీసులు వెల్లడించిన విషయాల్లోకి వెళ్తే.. గత నెల 26న తెనాలి రూరల్ మండలం మల్లెపాడులో పృథ్వీరాజ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేయబడ్డాడు.. అయితే, ఐదేళ్ల క్రితం వెంకటలక్ష్మితో పృథ్వీరాజ్ కు వివాహం జరిగింది.. వెంకటలక్ష్మికి మొదటి భర్త చనిపోవడంతో పృథ్వీరాజ్ తో రెండోపెళ్లి జరిపించారు. ఉపాధి కోసం బెంగుళూరు వెళ్లారు దంపతులు. అయితే, బెంగుళూరులో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మికి పరిచయం ఏర్పడింది.. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది.. కొన్నిరోజుల తరవాత బెంగుళూరులో ఉండలేక పృథ్వీరాజ్ తెనాలి వచ్చి ఆటోనడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.. కొన్నాళ్లపాటు– బెంగుళూరులో కోటేశ్వరరావుతోనే ఉండిపోయింది వెంకటలక్ష్మి. మద్యంతాగి కొడుతుండడంతో తిరిగి భర్త వద్దకు వచ్చింది.. అయితే, తమ బంధానికి అడ్డుగా ఉన్న భర్తను లేపేస్తే.. తమకు అడ్డుఉండదని కోటేశ్వరరావుతో కలిసి ప్లాన్ చేసింది వెంకటలక్ష్మి.. తమ ప్లాన్‌లో భాగంగా కోటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడుతూ అన్నయ్య అంటూ భర్త పృథ్వీరాజ్‌కు పరిచయం చేసింది వెంకటలక్ష్మి.. అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి ప్రణాళికలు వేశారు.. తెనాలి వచ్చి మద్యం తాగుదామంటూ పృథ్వీరాజ్ ను బయటకు తీసుకెళ్లిన కోటేశ్వరరావు.. ఫుల్లుగా మద్యం తాగిన తర్వాత కత్తితో పొడిచి.. రాయితో తలపై కొట్టి హత్య చేశాడు.. మొదట హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు.. ఇదే సమయంలో.. పృథ్వీరాజ్ తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కోడలిపైనే అనుమానం ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రంగంలోకి దిగిన పోలీసులు.. సెల్ ఫోన్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేశారు.. విచారణ జరపగా.. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. భార్య అసలు హంతకురాలని తేల్చారు.

మన నమో మిస్సైల్‌తో

# పాక్ మటాష్

**అమరావతి,మే 02(నినాదం):** ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల విరీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదల్కెంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరుల్కెన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక విరీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం.

# చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు



మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా విరీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ విరీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా విరీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ –ట్కెం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానవిరీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోడీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడిరది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు– చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు– సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హావిరీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఎపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. విరీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది విరీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ప్రభుత్వ అధికారులను కాపాడుకుందాం

- డీఎంహెచ్ఓ అన్న ప్రసన్నకే మా మద్దతు
- మమత హాస్పిటల్‌ను సీజ్ చేయాలి
- ఆస్పత్రి నిర్వాహకులను అరెస్టు చేయాలి
- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్



**గోదావరిఖని,మే 02(నినాదం):** ప్రభుత్వ అధికారుల్ని కాపాడుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో డి ఎం అండ్ హెచ్ ఓ, అన్న ప్రసన్నను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు కలిసారు. అనంతరం వారు లేఖ విడుదల చేసారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా అధికారిగా తనిఖీ చేస్తే తప్పు ఏంటని సంఘం బాధ్యులు సదరు లేఖలో ప్రశ్నించారు. ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే తనిఖీలు నిర్వహిస్తారని, అందులో భాగంగానే గోదావరిఖని పట్టణంలోని మమత హాస్పిటల్,ను, తనిఖీ చేశారని తెలిపారు. తప్పుడు పనులు చేస్తున్న సదరు ఆసుపత్రి బాధ్యుల్ని ప్రశ్నించాల్సింది పోయి కొంతమంది రాజకీయ నేతలు వారికే మద్దతు తెలపడం బాధాకరమన్నారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికే రాజకీయ నేతల మద్దతా అని ప్రశ్నించారు, డిఎం అండ్ హెచ్ ఓ పై అక్రమంగా పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షకు, విజ్ఞప్తి చేశారు, మాజీ మేయర్, శ్రీడాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పోరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని మమత ఆసుపత్రి నిర్వాహకులు పాములుగా వాడుకుంటున్నారన్నారు. 2023 నుండి, లింగ నిర్ధారణ మిషన్ వినియోగిస్తున్న ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేసి, నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, ఈ విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలవనున్నట్లు వారు వెల్లడించారు.

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

**- చంద్రబాబుతో టెక్ దిగ్గజ సంస్థల భేటీ**


**అమరావతి, మే 2 (నినాదం న్యూస్) :** అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది.శుక్రవారం ముఖ్య మంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి – టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు– ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

## అమరావతి వేదికపై ఆసక్తికర సన్నివేశం

**- పవన్‌కు చాక్లెట్ ఇచ్చి ఆశ్చర్య పరచిన మోడీ**

**అమరావతి, మే 2 (నినాదం న్యూస్) :** అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడుక అమరావతిలో పెద్దెతున్న జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ హాజరయ్యారు. అమరావతిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఏర్పాటు చేసిన సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా..పవన్ ప్రసంగించారు. అనంతరం ప్రధాని మోడీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలిచారు. దానితో ప్రధాని మోడీ ఎందుకు పిలిచారో తెలియని పవన్ కళ్యాణ్ హడావిడిగా ఆయన దెగ్గరికి వచ్చారు. ఆ తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను పవన్ కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు విరబూశాయి. మొదట మోడీ చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి ఆయన కూడా నవ్వేశారు. ఆ తర్వాత మోడీకి రెండు చేతులతో నమస్కరించి నవ్వుతూ తన కుర్చీలో కూర్చున్నాడు పవన్ కళ్యాణ్. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ప్రధానికి స్వాగతం పలకడం అదృష్టం : నాగబాబు



**అమరావతి, మే 2 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖించేందుకు, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేసిన గౌరవ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి స్వాగతం పలకడం నా జీవితంలో ఒక గొప్ప అనుభూతి అని ఎమ్మెల్సీ, జనసేన నేత నాగబాబు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రజల తరపున మరొక్కమారు కృతజ్ఞతాపూర్వక స్వాగతం పలకడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. దేశం శ్రేయస్సు కోసం తన వయసును కూడా లెక్క చేయకుండా ఆయన పని చేస్తోన్న తీరు మనందరికీ స్ఫూర్తిదాయకం. అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడికి గురవుతున్నప్పటికీ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తోన్న ప్రధాని నరేంద్ర మోదీకి ఎల్లవేళలా సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్షు లభించాలని ఆశిస్తున్నట్లు నాగబాబు వెల్లడించారు.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం

**- మోడీ చేతులమీదుగానే ప్రారంభం**

**- సీఎం చంద్రబాబు వెల్లడి**

**అమరావతి, మే2 (నినాదం న్యూస్) :** మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసి, తిరిగి ప్రధాని మోడీతోనే ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు చెప్పారు. 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమరావతి నా రాజధాని అని చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర సహకారంతో అమరావతిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని.. మళ్లీ అప్పుడు అమరావతి ప్రారంభోత్సవానికి కూడా మోడీనే రావాలని కోరారు. సకల హంగులతో ప్రపంచం మెచ్చే విధంగా అమరావతిని తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలకు అమరావతిని అనుసంధానిస్తామని చెప్పారు. 5 లక్షల మంది విద్యార్థులు అమరావతిలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక నగరంగా నిర్మిస్తామని అన్నారు. ఇందుకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## • కలెక్టర్ రాహుల్ శర్మ

**మహదేవపూర్ మే 2, (నినాదం న్యూస్):** కాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం ఎర్ర చెరువు సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, ధాన్యం మొలకెత్తక ముందే మిల్లులకు తరలించేలా ఎక్కువ మొత్తంలో హమాలీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ సహకార శాఖల అధికారులు సమన్వయంతో



పనిచేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాలను నమోదు చేసి నివేదిక అందించాలని పేర్కొన్నారు.
తడిసిన ధాన్యం వివరాలు పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని



రైతులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డి ఎం రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్, తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**గరిడేపల్లి, మే 01 (నినాదం న్యూస్):** నిర్మాణ కార్మికుడు(తాపీ మేస్త్రి) మృతి చెందిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో గురువారం మధ్యాహ్నం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలంలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లచ్చిమళ్ళ లచ్చయ్య (40) తాపీ మేస్త్రి గా పనిచేస్తున్నారు. మే డే సందర్భంగా గరిడేపల్లి లో మేడే ప్రోగ్రాం లో పాల్గొని పని నిమిత్తం హుజూర్ నగర్ కు తన మోటార్ సైకిల్ పై వెళ్తుండగా అప్పన్న పేట గ్రామ శివారు కు చేరుకునే సమయానికి పత్తి లోడ్ తో హుజూర్ నగర్ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ.. హుజూర్ నగర్ వైపు వెళ్తున్న లచ్చయ్య బైక్ అదుపుతప్పి లారీ కిందికి దూసుకు వెళ్లడంతో లారీ కింద పడిన లచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య గత 6 సంవత్సరాల క్రితమే మరణించింది. మృతుడికి ఇద్దరు కుమారులు కలరు. పోలీసులు సంఘటన స్థానానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.

## బీభత్సం సృష్టించిన ఈదురుగాలులు

• నేలకొరిగిన మహావృక్షాలు • రైతులను ఆదుకోవాలి

• కిసాన్ పరివార్ భూపాల్‌నాయక్ టీం ఇంచార్జ్ విష్ణునాయక్



**డోర్నకల్/సీరోల్ మే 02 (నినాదం న్యూస్):** సీరోలు మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయని కిసాన్ పరివార్ సేవ సంస్థ భూపాల్ నాయక్ టీం సీరోల్ మండల ఇంచార్జ్ విష్ణు నాయక్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని పలు ప్రాంతాలలో తిరుగుతూ పర్యవేక్షించానన్నారు..ఆకాశం మేఘావృతమై భారీగా గాలులు వీయడంతో అన్నదాతలు ఆందోళన చెందారని,గాలి,దుమ్ము వర్షానికి సీరోలు మండలంలోని వివిధ గ్రామ,తండాలలో అనేక ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయని,ఇంటి గోడలు,కరెంట్ స్తంభాలు,భారీ చెట్లు పడి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు..ఐకెపి సెంటర్ లలో రైతుల ధాన్యం తడిసి ముద్దయిందని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు.ఆరుగాలం కష్టించి పండించిన పంట రాత్రికి రాత్రే అకాల వర్షానికి తడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరోవైపు మామిడి రైతు వీచిన గాలికి మామిడికాయలు నేలరాలాయని, జరిగిన అపార నష్టానికి రైతులు ఎంతో చింతిస్తున్నారన్నారు..సంబంధిత అధికారులు సీరోలు మండలంలోని పలు గ్రామాలు,తండాలలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి జరిగిన అపార నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## అగమ్యగోచరంగా రైతుల పరిస్థితి



**మహాదేవపూర్, మే 2 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అపారా నష్టం చేకూరింది. ఆరుగాలం కష్టపడి వరి ధాన్యాన్ని పండించిన రైతులకు గురువారం రాత్రి మూడు గంటల పాటు ఉరుములు మెరుపులతో గాలి బీభత్సంతో కురిసిన వర్షం అమ్మకానికి వరి కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన వరి ధాన్యం మొత్తం తడిసి ముద్దయి వరదల దాటికి కొట్టుకపోయింది. వరి ధాన్యాన్ని వర్షానికి కాపాడుకుందాం అని రైతన్నలు పట్టాలు కప్పినా ఫలితం లేకుండా పోయింది. అడవిలో నుండి వచ్చిన వరద కళ్ళంలోని వరి ధాన్యాన్ని తీసుకుపోయి చెరువులో కలిపాయి. దీంతో రైతులు నానా కష్టాలు పడి అప్పులు చేసి మరి పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చి న సమయంలో తమ కష్టాలు కాస్త తీరుతాయి అనుకుంటున్న సందర్భంలో అకాల వర్షం రూపేన వరుణుడు చూపిన ప్రతాపానికి వరి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. సుమారు 174 మంది రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని పోశారు కాగా అందులో 90 శాతం మంది కౌలు రైతులే సుమారు 70 శాతం వరి ధాన్యం తడిసి ముద్దయి వరద దాటికి కొట్టుకపోయి వరి కళ్ళం కాస్త బురదమయంగా మారింది. దిక్కుతోచని స్థితిలో రైతులు కల్లాల వద్ద దీనావస్థలో అచేతన స్థితిలో ఉండటం పలువురిని కలవరపాటుకు గురిచేసింది

**రైతులను ఆదుకుంటాం మంత్రి శ్రీధర్ బాబు**

అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు చరవాణి ద్వారా రైతులతో మాట్లాడి భరోసానిచ్చాడు. ఉదయాన్నే మహదేవపూర్ మాజీ సర్పంచ్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి మంత్రికి ఫోను చేసి విషయాన్ని తెలియజేయగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు చరవాణిలో రైతులతో మాట్లాడి అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

**మంత్రి ఆదేశాలతో స్పందించిన అధికారులు**



ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫోన్ ద్వారా మహదేవపూర్ మండలంలో అకాల వర్షానికి భారీగా వరి ధాన్యం నష్టం జరిగిందని వెంటనే పరిశీలించి రైతులను ఆదుకోవాలని ఆదేశించడంతో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డి సి ఓ వాల్యా నాయక్ స్థానిక తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బస్తాలలో నింపి ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు పంపియాలని వ్యవసాయ సహకార సంఘం అధికారులకు ఆదేశించారు. రైతులు ఎవరు దిగులు చెందవద్దని రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు ఒకరికొకరు తోడ్పాటును అందించుకొని తడిసిన వరి ధాన్యాన్ని వీలైనంత త్వరగా ట్రాక్టర్ల ద్వారా చేరవేయాలని సూచించారు.

## కబడ్డీ, రేజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సత్యవాణి



**నర్సంపేట, మే 1(నినాదం):** నర్సంపేటలోని మినీ స్టేడియంలో కబడ్డీ, రేజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాలను తెలంగాణా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారి సత్యవాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాషాన్ని క్రీడాకారులు వినియోగించు కోవాలన్నారు. ప్రభుత్వం శిక్షణ కోసం మ్యాట్లు మంజూరు చేసిందన్నారు.ఈ ఉచిత శిక్షణతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రానించి అటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని సత్యవాణి సూచించారు. ఫిజికల్ డైరెక్టర్ డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం మ్యాట్లు మంజూరు కు కృషి చేసిన సత్యవాణి మేడంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సోనబోయిన సారంగపాణి, గుండెపు రవీందర్ గౌడ్, ఈశాల లక్ష్మణ్, ఉడుతల శ్రీ కాంత్ ముదిరాజ్, యాట రవికుమార్ యాదవ్, మహేష్, శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## అంధకారంలోనే తండాలు





• తడిసిన ధాన్యంతో రైతులకు అపారనష్టం

• ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు

**డోర్నకల్/కురవి, మే 02(నినాదం న్యూస్):** అకాల వర్షాలు రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయని లింగ్యా తండా (బి ) గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అన్నారు..గురువారం రాత్రి కురిసిన వర్షానికి,ఈదురు గాలుల బీభత్సం తోడవడంతో మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని పలు గ్రామాలు, తండాలలో విపరీతంగా విచ్చేసిన గాలులకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని,మామిడి రైతుల తోటలలో కాయలు పూర్తిగా నేలరాలాయి..మామిడి తోటలలో చెట్లతో సహ తోట మొత్తం నేలకొరిగాయి... పెనుగాలుల బీభత్సానికి మండలంలోని మామిడి రైతుల పంట చేతికందే సమయంలో కుదేలైపోయాడు..పక్వానికి వచ్చిన మామిడి పంట కాస్త నేల రాలిపోగా మామిడి రైతులు గగ్గోలు పెడుతున్నారు..మార్కెట్లో నీలరాలిన మామిడికాయలకు ధరలు లేకపోవడంతో రైతన్న పరిస్థితి గోరుచుట్టు పై రోకటి పోటు అన్న చందంగా మారిందన్నారు.ప్రతి సంవత్సరం మామిడి పంట పక్వానికి వచ్చే సమయంలో ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోతూనే ఉన్నాయని ఉద్యాన అధికారులు జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతుకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారన్నారు..అలాగే కల్లాలలో ఆరబెట్టిన వరిధాన్యం తడిసి ముద్దయిందని,ఐకెపి సెంటర్ లో కాంటకు సిద్ధంగా ఉన్న ధాన్యం కూడా పూర్తిగా తడిసిపోయి రైతులకు అపార నష్టం జరిగిందని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.భారీగా వీచిన ఈదురు గాలులకు మహా వృక్షాలు నేలకొరిగాయని, వాటితో పాటుగా విద్యుస్తంభాలు విరిగి గ్రామ,తండాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని,



మారుమూల తండాలన్నీ చీకటిలోనే ఉన్నాయన్నారు..గాలి సృష్టించిన బీభత్సానికి నిరుపేద ప్రజలు ఉంటున్న ఇల్లులు పై కప్పులు రేకులతో సహా గాలికి కొట్టుకుపోయిందన్నారు..ఇల్లు పైకప్పు లేచిపోవడంతో అనేకమంది ప్రజలు నిస్సయ స్థితిలో ఏమి చేయాలో తోచని పరిస్థితిలో ఉన్నారన్నారు.ఒకవైపు పంట నష్టం, మరోవైపు ఇళ్లపై కప్పులు కూడా ఎగిరిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు.. ఈ సంవత్సరంలో అసలే మిర్చి పంటకు ధర లేక ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు తడిసిన మిర్చితో ఎక్కడ అమ్మాలో తెలియక రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.. తడిచిన మిర్చి,ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అన్నారు..జరిగిన అపార నష్టాన్ని సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన నష్టపరిహారాన్ని పర్యవేక్షించి రిపోర్టును తయారు చేసే ప్రభుత్వానికి అందించాలని కోరారు.

## విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన



**వనపర్తి ప్రతినిధి, మే 2 (నినాదం న్యూస్):** విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ విద్యార్థిని కే. సింధుశ్రీ పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, ద్వితీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మదర్స్ ల్యాప్ స్కూల్ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించడంతో పాటు సైన్స్ విషయంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. చదువులో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ కనపరచడం మంచి పరిణామం అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి. అబ్దుల్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి లక్ష్మారెడ్డి చేసిన సేవలు మరువలేనివి



**నర్సంపేట, మే 2(నినాదం):** దుగ్గొండి మండలం బంధంపల్లి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు. నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలం బంధం పల్లె గ్రామానికి చెందిన పోరెడ్డి లక్ష్మా రెడ్డి-సుభద్ర పదవి విరమణ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి హాజరై లక్ష్మారెడ్డి దంపతులను సన్మానించడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాదవరెడ్డి మాట్లాడుతూ పోరెడ్డి లక్ష్మారెడ్డిగా ములుగు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.ఆయన గ్రామ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఆయన సేవలు బంధంపల్లి గ్రామానికి చాలా అవస రమని ఎమ్మెల్యే దొంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ, యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు,ఎం సి డైరెక్టర్ ధంజా నాయక్, బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,మండల యూత్ నాయకులు కోరే రాజేష్, కొలుగూరి సుమంత్,మట్ట స్వామి,బండారి ప్రకాష్,కూర తోట సురేష్,ఎర్రల కమలాకర్, బత్తిని మహేష్,లోన శ్రీనివాస్,మండల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి ప్రభుత్వ కళాశాల వసతిగృహం





• రాచాలకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు

**వనపర్తి ప్రతినిధి, మే 2 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణంలోని నాగవరం రేకుల షెడ్డులో ఉన్న ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని భవనంలోకి మార్చారు. గత నెల ఏప్రిల్ 4న కళాశాల వసతి గృహాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ సందర్శించారు. రేకుల షెడ్డులో విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని వెంటనే ప్రభుత్వ లేదా ప్రైవేటు భవనంలోకి కళాశాల వసతి గృహాన్ని తరలించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వసతి గృహం మార్పులో నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడుతామని ఆరోజు హెచ్చరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ వనపర్తి పట్టణంలో భవనాలపై ఆరా తీసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న భవనాన్ని ప్రభుత్వ కళాశాల వసతి గృహంగా మార్చి ఏప్రిల్ 30న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి లు ప్రారంభించారు. కళాశాల వసతి గృహ మార్పును తెలుసుకున్న బీసీ పొలిటికల్ జేసి నాయకులు శుక్రవారం వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించుటకు కృషి చేయాలని కోరారు. కళాశాలను నూతన భవనంలోకి మార్చినందుకు విద్యార్థులు రాచాల యుగంధర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. కళాశాలను సందర్శించిన వారిలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యం

• ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి మే 2 (నినాదం న్యూస్):** పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించడమే తన ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి ఎల్ ఓ సి. ఇవ్వడమే తన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట ఒక వరమని ఆయన అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని, నేడు అందుకు భిన్నంగా లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ లో ఉన్న వాటిని కూడా మంజూరు చేశామని ఆయన తెలిపారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, జిల్లా నాయకులు కొర్ర రామ్ సింగ్ నాయక్,ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, పోలా అశోక్ గౌడ్, కేశగోని వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో నష్టపోయిన రైతులు

**నర్సంపేట, మే 2(నినాదం):** నర్సంపేట డివిజన్లోగురువారం కురిసిన వర్షంతో రైతులు నష్ట పోవడం జరిగింది.అర్ధరాత్రి గాలి దుమారంతో కురిసిన వర్ష బీభత్సానికి పూర్తిగా చేతికొచ్చిన వరి పంట నెలకొరిగింది. మామిడి తోటల్లో కాయలు రాలిపోవడం జరిగింది.మండలంలోని ఖానాపురం, మనుబోతుల గడ్డ, బండమీది మామిడి తండా, రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాల్లో పూర్తిగా వరి పంట నేలమట్టమైంది. దీంతో రైతుల పరిస్థితిఅగమ్య గోచరంగా మారింది.నల్లబెల్లి మండలంలోని రంగాపురం, రుద్రగూడెం, కన్నారావుపేట, ముచ్చింపుల గ్రామాల్లో మామిడి కాయలు నే లారాలాయి. రోడ్ల మీద ఆరాబోసిన మక్కజొన్నలు, వరి దాన్యం తడిసి ముద్దయి పోయింది. గాలివాన భీబత్సంతో కల్లాల వద్ద ఉన్న వరి దాన్యం తడిసి రైతులు నష్ట పోవడం జరిగింది. నెలకొరిగిన వరి పంట క్షేత్రాలను ఖానాపురం మండలం మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్ రావు, నాయకులు సందర్శించడం జరిగింది. నష్ట పోయిన రైతులకు పరిహారం వెంటనే అందించాలని, లేని పక్షం లో రైతులకుఅండగా ఉండి ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి : మాజీ ఎమ్మెల్యే పెద్ది**



గురువారం అర్ధ రాత్రి కురిసిన గాలి వాన బీబత్సంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం వెంటనే అందించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. గత నాలుగు నెలల క్రితం పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందించాలని ధర్నాలు, రాస్తా రోకోలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా పంట నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలాని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు.

## డీలక్స్ బస్సుల్లో ప్రయాణానికి 10 శాతం రాయితీ



**చింతపల్లి, మే 2 (నినాదం న్యూస్) :** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దేవరకొండ నుంచి హైదరాబాద్ నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే వారికి టికెట్ మీద 10 శాతం రాయితీ సౌకర్యం కల్పించినట్లు అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు శుక్రవారం తెలిపారు. ఈ రాయితీ సౌకర్యం డీలక్స్ బస్సుల్లో మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని చేరువ చేసేందుకు ఈ అవకాశాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు.ఈ బస్సుల్లో మహాలక్ష్మి స్కీం వర్తించదని అన్నారు. డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఛార్జీలో 10 శాతం రాయితీ పొందాలని సూచించారు.

## మజ్జిగ, బియ్యం, కూరగాయలు పంపిణీ



**నేరేడుచర్ల, మే02(నినాదం న్యూస్):** వాసవి,వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్ల చలివేంద్రం దగ్గర మజ్జిగ,కూల్ వాటర్,రైస్ బాగ్ డొనేషన్ రెండు 25 కేజీల కూరగాయలు, అల్పాహారం పంపిణీ చేశారు.దాతలు బోనగిరి అంజయ్య,కళావతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. వారికి వాసవి,వనితా క్లబ్ లు ఫ్రూట్ కటింగ్ చేసి సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు,డిస్టిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్,పండుగలు సాంప్రదాయాల చైర్మన్ వీరవెల్లి శ్రీలత,డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐతా కృష్ణ సుమంత్,చెరుకు రాము,వాసవి క్లబ్ అధ్యక్షురాలు గరినె జ్యోతి,పి ఎస్టి చెరుకు కవిత,రేపాల ఊర్మిళ, ఊటుకూరు నటరాజ్,కట్టమూరి మధు,పాల్వాయి గోపాలకృష్ణ, వాసు,చారి,శ్రీనివాస్, రామకృష్ణ,కందిబండ హరిప్రసాద్ పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

- నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్



**ఖమ్మం, మే02(నినాదం న్యూస్):** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి పొంగులేటి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పొజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్ధిదారులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లకు ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాలని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్. తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 23 రెవెన్యూ గ్రామాల నుంచి 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1264 సాదా బైనమా దరఖాస్తులు వచ్చాయని, కటాఫ్ తేది 2 జూన్ 2014 తర్వాత 700 మంది, కటాఫ్ తేది లోపు ఉన్న దరఖాస్తులు 564 ఉన్నాయని, వీటిలో 264 ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకున్నారని, క్షేత్రస్థాయి తనిఖీలలో 30 మంది మాత్రమే ఫీల్డ్ లో ఉన్నారని తెలిపారు. పొజిషన్ లో ఉండి లింక్ డాక్యుమెంట్ ఉంటే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1675 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 900 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 94 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో 7 బృందాలతో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, హౌసింగ్ ఈ.ఈ. భూక్యా శ్రీనివాస్, డీపీఓ ఆశాలత, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరూమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబాయి-400710.

డిమాండ్ నోటీసు

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: | డిమాండ్ నోటీసు తేదీ: |
|---|---|---|
| 1) గోప్పు రతన్ భర్త గోప్పు నిరంజన్ గౌడ్, ఇం.నెం. 11-1-278/4/502, ఐదవ ఫ్లోర్, అశోక హైట్స్, గంగాస్థాన్, జిల్లా: నిజామాబాద్, సెల్ నెం: 8096927508, పిన్ కోడ్: 503002, 2) గోప్పు నిరంజన్ గౌడ్, ఇం.నెం. 11-1-278/4/502, ఐదవ ఫ్లోర్, అశోక హైట్స్, గంగాస్థాన్, జిల్లా: నిజామాబాద్, సెల్ నెం: 9959966606, పిన్ కోడ్: 503002, 3) అబ్దుల్ అహ్మద్, సెల్ నెం: 8790761010, పిన్ కోడ్: 503187. | 07.10.2024 | 09.04.2025 |
| | దరఖాస్తు చేసిన బకాయి మొత్తం రూ. 35,85,125/- | రుణము మొత్తం రూ. 25,00,000/- |

తేది: 30.04.2025,
ప్రదేశం: నిజామాబాద్

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## చట్టసభల్లో బీసీ నినాదాన్ని వినిపిస్తాం


- మణుగూరులో బీసీ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవంలో పలువురు వక్తలు



**మణుగూరు, మే 2 (నినాదం న్యూస్):** సమాజంలో మార్పు కోసం చట్టసభల్లో బీసీ నినాదాన్ని వినిపించి తీరుతామని బీసీ సంఘం నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో బీసీ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవ సమయంలో పలువురు వ్యక్తులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి ప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలఇన్చార్జి సోమేశ్వర్ గౌడ్ మిట్టపల్లి సాంబయ్య జాతీయ అధ్యక్షులు సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అయోధ్య చారి తదితరులు మాట్లాడుతూ. స్వాతంత్ర్యం అనంతరం అగ్రవర్ణాల ధాటికి బీసీ కులాలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయని వారు పేర్కొన్నారు. నేటి తరంలో సమాజంలో మార్పు అనంతరం బీసీ ఐక్యవేదిక ఒకే గొడుగు కిందకు రావడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. రాష్ట్రాల్లో దేశంలో 33 ఉప కులాల ఉనికి చాటుకునేందుకు మేధావులు విద్యావంతులు న్యాయవాదులు సామాజికవేత్తలు ఒకే గొడుగు క్రిందకు తెచ్చేందుకు బీసీ ఐక్యవేదిక ప్రధాన భూమిక పోషిస్తుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన కుల గణన కారణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 33 ఉపకులాల కు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం శుభ పరిణామం అని వారన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర బీసీ కులాల ఐక్యవేదిక ధర్నాతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కదిలికి వచ్చినట్లు వారి పేర్కొన్నారు. దీంతో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం బీసీ కులాల ఐక్య పోరాటమే అందుకు కారణమని వారు పేర్కొన్నారు. 33 ఉపకులాలు ఐక్యవేదికతో అగ్రకులాల్లో కదిలిక వచ్చినట్లు వారు పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా అణచివేతకు గురైన బీసీ ఉపకులాల భవిష్యత్తు ఇప్పటివరకు అంధకారంగా మారినట్లు వారు పేర్కొన్నారు. పాలకుల దూరదృష్టి బీసీ కులాల ఐక్యవేదిక కుల గణనలో ప్రధాన భూమిక పోషించిందని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో దేశంలో 33 బిసి ఉపకులాల ఒకే గొడుగు కిందకి తెచ్చిన ఘనత బీసీ కులాల ఐక్యత దేనని దీనివలన అరుదైన గౌరవం దక్కినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తు తరాల కోసం బీసీ ఉపకులాలకు 42% రిజర్వేషన్లు నియామకాలు నిధులు సంక్షేమ పథకాల్లో తదితర అంశాల్లో కూడా న్యాయం జరుగుతుందని వాళ్ళు అన్నారు. ఇప్పటివరకు బీసీ కులాల స్తబ్దత అగ్రవర్ణాలకు కలిసి వచ్చిన కాలంగా మారినట్టు వారు స్పష్టం చేశారు. బీసీ కులాల ఐక్యవేదిక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కళ్ళు తెరిపించడం జరిగిందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో బీసీ కులాలదే అన్ని రంగాల్లో అగ్రతాంబూలంగా మారనున్నట్లు వారు పేర్కొన్నారు.


## డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- డ్రైనేజ్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**ఖమ్మం, మే 02 (నినాదం న్యూస్):** భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మురుగు నీటి పైప్ లైన్ భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 249.5 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ పనులను అమృత్ 2 పథకం క్రింద మంజూరు చేసుకోవడం జరిగిందని, వీటిలో 189 కోట్ల 50 లక్షల రూపాయలు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం, 60 కోట్ల రూపాయలు రాబోయే 10 సంవత్సరాలకు వాటి నిర్వహణకు కేటాయించడం జరిగిందని అన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో డ్రైనేజ్ లైన్ 8.5 కిలోమీటర్లకు గాను 1.54 కిలోమీటర్లు, 432 మ్యాన్ హోల్స్ నిర్మాణానికి గాను 73 మ్యాన్ హోల్స్ నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. ధంసలాపురం చెరువు వద్ద 44 ఎం.ఎల్.డి సామర్థ్యంతో, పుట్టకోట చెరువు వద్ద 9.5 ఎం.ఎల్.డి సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మురుగు నీటి కాల్వల 2.5 కిలో మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాల తొలగింపు లేకుండా పూర్తి చేయవచ్చని, 1.5 కిలో మీటర్ వరకు ప్రస్తుతం పూర్తయిందని, పెండింగ్ కిలో మీటర్ నిర్మాణం అదనపు బృందాలు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయి పర్యటించి అవసరమైన పరీక్షలు పూర్తి చేసి, మురుగు నీటి కాల్వల నిర్మాణం అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ఖమ్మం మే02 (నినాదం న్యూస్):** ఖమ్మం గట్టయ్య సెంటర్ లో భారతీయ జనతా పార్టీ 53వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలత , ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ సమక్షంలో మండుతున్న ఎండలకు ప్రయాణికుల మరియు 53వ డివిజన్ ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నటువంటి చలివేంద్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గోవిందరావు , పెరుగు వెంకటరమణ , సన్నే ఉదయ ప్రతాప్ , అల్లిక అంజయ్య , నున్న రవి , ఈవి రమేష్ , మంద సరస్వతి , మేకల నాగేందర్ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , రవి రాథోడ్ , శ్యామ్ రాథోడ్ , తాజనత భద్రం , గుత్తా వంశీ కుమిలి శీను , కొనతం లక్ష్మణ్ , గడిల నరేష్ , మారుతి వీరభద్ర ప్రసాద్ , అనిత , విజయ రెడ్డి , 2 టౌన్ నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## విపత్తు నష్ట నివారణకు ముందస్తు ప్రణాళిక చేయాలి

- సీపీ సునీల్‌దత్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్



**ఖమ్మం, మే 02(నినాదం న్యూస్):** విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్ లో ఉంటూ, సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల,మునిసిపాలిటీ స్థాయిలో వారి, వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. స్థానిక అధికారులు, నాయకులకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో ప్రజలకు చేసే సేవల్లో అంతరాయం కలగకుండా చూడాలన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు వీరిని తహశీల్దార్ల ఆధీనంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రాల్లో ల్యాండ్ లైన్ ఫోన్లను క్రియాశీలం చేసి, కంట్రోల్ రూం ల ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గత అనుభవం దృష్ట్యా ఏం జరిగింది, ఏం చేసాం, ఏం చేయాలనే ఆలోచన చేయాలన్నారు. ప్రతి శాఖ నుండి విపత్తు నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి, ప్రత్యామ్నాయ భవనాల్లోకి ముందస్తుగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు, విలువైన సామాగ్రి, రికార్డు పాడవకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విలువైన అసెట్స్ ను గుర్తించి అవగాహన కల్పించి, వాహనాలకు లాగా భీమా చేయించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ఇన్సూరెన్స్ శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల తనిఖీలు చేపట్టి, వాటి కాల్వలు, కట్టల పటిష్టతను చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం వైపు అడుగులు వేయాలి

- ఫ్రీ సమ్మర్ క్యాంప్ ముంగింపులో జిల్లా జడ్జి భరత లక్ష్మి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 2 (నినాదం న్యూస్) :** ప్రతీ ఒక్కరూ అన్నింటిలో మంచి స్కిల్స్ పెంపొందించుకోవాలని మంచిగా ఆలోచించి విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భరతలక్ష్మీ అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు ఫ్రీ పోలీస్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా జడ్జి జి.వి. ఎన్. భరతలక్ష్మీ హజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు చెప్పిన మాటలను విని వాటిని మనము అలవాటు చేసుకున్నప్పుడు మనం ఇతరులతో ఎలా మాట్లాడాలో మంచి మెలకులు నేర్చుకోగలిగిన వారమవు తామన్నారు. విద్యార్థినీలు చదువుకునే సమయంలో ఎక్కువగా ఈవ్ టీజింగ్ ఇబ్బందులు ఉంటాయని, అందుకోసం మనం ఏం చేయాలి, ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను ఈ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో కెరీర్ బిల్డప్ చేసుకోవాలని, క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలని తెలిపారు. అయితే ఇందులో కెరీర్ బిల్డప్ కన్నా క్యారెక్టర్ బిల్డప్ జీవిత కాలం ఉపయోగపడుతుందన్నారు. ఈ రోజులలో సెల్ ఫోన్ కు ప్రతి ఒక్కరూ బానిస అవుతున్నారని సెల్ఫోన్ వదిలివేయాలని,సెల్ ఫోన్లను ఎంత దూరం పెడితే మనకు అంత మంచిదని తెలిపారు. సెల్ ఫోన్ల ఉపయోగం వల్ల మంచి , చెడు రెండు ఉంటాయన్నారు. మంచికన్న చెడు ఎక్కువగా ప్రభావితం అవుతున్నందున ఎంతతక్కువ ఉపయోగిస్తే అంత మంచిదన్నారు. పర్సనల్,ప్రైవసీ రెండు ఉంటాయని పర్సనల్ ఎంత ముఖ్యమో ప్రైవసీ కూడా అంతే ముఖ్యమన్నారు. రోజువారీగా మనం నేర్చుకున్నది ఇతరులకు తెలపడం ద్వారా మంచి భవిష్యత్తు లో స్థిరపడతారని తెలిపారు. ఇలాంటి సమ్మర్ క్యాంప్ లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ బాలికలు సమాజంలో ఎలా ఉండాలనే విషయాలను ఈ క్యాంప్ లో నేర్చుకున్నారని విద్యార్థినీలకు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు సెల్ఫ్ మోటివేషన్ తరగతుల ద్వారా ఎన్నో నేర్చుకున్నారని,తైక్వాండో ,సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తో వారిని వారు రక్షించుకోవడానికి పలు మెలకువలు నేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనర్ ఐ.పి.యస్. సాయికిరణ్, నిజామాబాద్ సౌత్ రూరల్ సి.ఐ సురేష్ కుమార్,రిటైర్డ్ ఇన్స్ట్రక్టర్ కిషన్,తైక్వాండో ట్రెయినర్ మనోజ్,జె.సి.ఐ సభ్యులు విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు ఉపాధిహామీ ఉద్యోగుల నిరసన



**దమ్మపేట, మే 2,(నినాదం న్యూస్):** ఉపాధి హామీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న నిరసన కార్యక్రమం శుక్రవారంతో మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ అధ్యక్షులు వేముల సుధాకర్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా 2024 ఫిబ్రవరి 2న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన పే స్కేల్ వెంటనే అమలు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి జిడిఆర్ పట్నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మయ్య, జేఈ స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



**వైరా, మే 2 (నినాదం న్యూస్):** శుక్రవారం వైరా నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థా గత నిర్మాణం జరగాలని ఏఐసిసి ఆదేశాల మేరకు. దేశంలోని ఒకటి గుజరాత్ రెండు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకొని ఏసిసి ముందుకు పోతుంది. ఈ సందర్భంగా పార్టీ పటిష్టను పెంచాలని, పార్టీ నిర్మాణం బహుత్ స్థాయిలో జరగాలని. దానికి అనుగుణంగా శుక్రవారం రాష్ట్ర నుంచి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్లను పంపించి. పార్టీ ఏ విధంగా నిర్మాణం చేయాలో నిర్మించుకోవాలో దానిపై నియోజకవర్గంలో ఉన్న నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్లుగా వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మరియు బత్తిని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, వారితోపాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో కార్యక్రమాలు నిర్వహించాలని పంపించడం జరిగింది. వారి సమక్షంలో ఈరోజు పార్టీ సంస్థా గత నిర్మాణం ఎలా జరగాలి అనే దానిపై అవగాహన కల్పించి రేపు గ్రామ లెవల్లో పార్టీలు పటిష్టం చేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, ఐదు మండలాల అధ్యక్షులు వైరా పీసీసీ మెంబర్ కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఏన్కూర్ మండల పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి కారేపల్లి మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, వారితో పాటు నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, దాసరి దానియేలు, పమ్మి అశోక్ పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, మే 2 (నినాదం న్యూస్) :** ధన్ పాల్ లక్ష్మి బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి కేంద్రంను గురువారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా ధన్ పాల్ లక్ష్మి బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత అంబలి పంపిణి కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి చేపట్టడం జరుగుతుందన్నారు. 11 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ అంబలి పంపిణీ కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాల నుండి మా ట్రస్టు ద్వారా నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం వేసవి కాలం ముగిసే వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్షి రమేష్ (లలిత రైస్ హౌస్) వారి ప్రాంగణంలో నిర్వహిస్తున్నందుకు గాను వారికి నా యొక్క ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో పీఎల్ఎంఎస్, పెట్రోల్ బంక్ అధినేత దిగంబర్ పవర్, తాజా మాజీ కార్పొరేటర్ బైకన్ సుధా మధు, నగర ప్రముఖులు పున్నయ్య,సదాశివ, బీజేపీ మండల అధ్యక్షులు తారక్ వేణు,శిలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన బృహత్తర కార్యక్రమం

- బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- కులగణనను హర్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ



**ఖమ్మం, మే02(నినాదం న్యూస్):** అసాధ్యాలను సుసాధ్యం చేయడం కేవలం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని, ఇప్పటికే అయోధ్య, కాశ్మీర్, మహిళా బిల్లు, 370 యాక్ట్ తదితర విషయాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మోడీ ఇప్పుడు కుల గణనకు శ్రీకారం చుట్టబోతున్నారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. జనగణనలో భాగంగా కుల గణనను కూడా నిర్వహించాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించిన సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ ఖమ్మం నగరంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్‌లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన బైక్‌ర్యాలీ గాంధీచౌక్, వెంకటగిరి బ్రిడ్జి, చర్చికాంపౌండ్, బోనకల్ క్రాస్‌రోడ్డు, జమ్మిబండ, జడ్పీసెంటర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కృషి భవన్ చౌరస్తా, గట్టయ్య సెంటర్ మీదుగా బిజెపి జిల్లా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గట్టయ్య సెంటర్‌లో బిజెపి ఖమ్మం టూటౌన్ మండల అధ్యక్షులు దనియాకుల వెంకట నారాయణ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్‌లో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుడుతుంటే రాహుల్ గాంధీ ఏదో ఉద్ధరించినట్లు కాంగ్రెస్ నేతలు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. త్వరలో జరగబోయే బీహార్ ఎన్నికల కోసం బీజేపీ కులగణన చేపడుతుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు బీహార్‌లో ఎప్పుడో కులగణన జరిగిన విషయాన్ని గ్రహించాలని చురకలంటించారు. 1934లో బ్రిటిష్ పాలనలో కుల గణన జరిగిందే తప్ప ఇప్పటి వరకూ పలుమార్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ మాత్రం ఏనాడూ ఆవర్గానికి సామాజిక న్యాయం ఊసే ఎత్తలేదని, ఇప్పుడు మాత్రం తామే ఉద్ధరిస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం ముస్లిం ఓట్లను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ఇంతకాలం కులగణన ఊసు ఎత్తలేదని విమర్శించారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ నాయకత్వం వర్ధిల్లాలి.. కులగణనకు శ్రీకారం చుట్టిన మోడీకి ధన్యవాదాలు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్, ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్‌విఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉచిత సమ్మర్ క్యాంప్
# సద్వినియోగం చేసుకోవాలి

• సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే2 (నినాదం న్యూస్) :** అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కర్రసాము, స్పోకెన్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ ,చితారమ్మ దేవి నగర్ లోఉన్న శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు ప్రారంభోత్సవ వేడుకలు శ్రీ ఎస్ పి ఆర్ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరంలో సుమారు 200 మంది ఔత్సాహికులు పాల్గొన్నారని పున్నారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కర్రసాము, స్పోకెన్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ శిక్షణ పొందిన అధ్యాపకులచే శిక్షణ ఇస్తామని ఈ ప్రత్యేక వేసవి శిబిరమును విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు . వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరాలు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమై 30 రోజుల పాటు సాగే ఈ సమ్మర్ క్యాంప్ ను వీలైనంతవరకు అందరూ వినియోగించుకోవాలని పున్నారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంఐజి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని
# ఎంపీని కోరిన రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్ ) :** జిల్లా ఉపాధ్యక్షులు, శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుని శుక్రవారం భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, బిహెచ్ఎల్ ఎంఐజి కాలనీ వాసులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహెచ్ఈఎల్ లో నిర్మించతలపెట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని యాజమా న్యంతో మాట్లాడి అట్టి నిర్మాణాన్ని నిలిపివేసి అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఎంపీకి విన్నవించుకోవడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రఘునందన్ రావు తాను బిహెచ్ఎల్ ను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని తప్పకుండా ఎంఐజి వాసులకు న్యాయం జరిగే విధంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నారాయణరావు, జనార్దన్ రెడ్డి, రాములు, పెంటయ్య గౌడ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు
# వేస్తున్న ఏకైక పాఠశాల నవీన ఆదర్శ

• వ్యవస్థాపకుడు డీ.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేష్ రాజ్
• ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం




**కొడంగల్, మే 2 (నినాదం న్యూస్) :** నవీన ఆదర్శ హైస్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు పాఠశాల యాజమాన్యం శాలువా, మెమెంటు లతో సన్మానించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు మహీన్ 557/600, సాయి శ్రీ 547/600, వైష్ణవి 530/600, బిందు 528/600, బిలాల్ 506/600, అక్షిత 503/600, శరత్ 492/600, శివశంకర్ 490/600, శ్రీహరి 483/600, శివప్రసాద్ 451/600, జస్వంత్ 429/600, పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ 38 సంవత్సరాల సుధీర్ఘ అనుభవంలో ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతూ, ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తూ, 100శాతం ఫలితాలు అందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న ఏకైక పాఠశాల నవీన ఆదర్శ పాఠశాల అని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఐఏఎస్ ,ఐపీఎస్, సైంటిస్టులు వంటి ఉద్యోగాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు 100శాతం ఫలితాలు. విజయఢంక మోగించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయభిలాషులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్

• ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్







**కుత్బుల్లాపూర్, మే 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన ఎస్.ఎస్. సీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభతో విజయఢంకా మోగించిన "త్రివేణి స్కూల్ పాఠశాల విద్యార్థులు" బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భరత్ రాథోడ్ (590), శ్రీహిత(583), విద్యా చైత్ర(577), అమృత(576), శ్రీశాంత్ (575), వరుణ్ కుమార్(570) లను ఎమ్మెల్యే అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న త్రివేణి స్కూల్ విద్యార్థులకు నా ఆశీస్సులు. యాజమాన్యానికి నా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఓ సుబ్బారావు, సి ఆర్ ఓ వెంకట్రావు ప్రిన్సిపల్ శివకీర్తన వైస్ ప్రిన్సిపాల్ నళిని క్యాంపస్ ఇంచార్జి క్రాంతి, చిన్నారావు, వనిత, మీనా తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలోని ప్రతి కాలనీ అభివృద్ధి లక్ష్యం

• ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మే 2 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మచ్చ బొల్లారంలో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఉన్నతాధికారులు స్థానిక కాలనీ వాసులతో కలిసి పలు కాలనీలలో పర్యటించారు ,మచ్చబొల్లారం డివిజన్ పార్చ్యున్ ఎంక్లేవ్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి డ్రైనేజ్ అవుట్లెట్ సమస్యను పరిశీలించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రాంతాన్ని వివిధ శాఖల ఉన్నత అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వివిధ హై రైజ్ బిల్డింగ్ ల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల ద్వారా వదిలిన మురుగునీరు అంత రోడ్లపైకి చేరడంతో ఫార్చ్యూన్ ఎన్క్లేవ్ కాలనీ వారికి దారి లేకుండా మురుగు నీరు అంత రోడ్లపై ప్రవాహముల నిలిచి ఉండడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ముఖ్యంగా చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలన్నా, గర్భిణీ స్త్రీలు హాస్పిటల్స్ కి వెళ్లాలన్నా, సీనియర్ సిటిజన్స్ పనుల పై బయటికి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు, కాలనీ వాసులు ఎమ్మెల్యే కు అధికారుల సమక్షంలో తెలిపారు. అధికారులు అవుట్ లెట్ సమస్యను పరిశీలించిన తరువాత పైపులైన్ బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రతిపాదనలు చేశారు. ఎమ్మెల్యే మర్రి సమస్యనుపరిష్కరించాలని ఉన్నతాధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ చిన్నారెడ్డి, ఈ ఈ శ్రీకాంతి, డి ఈ రఘు, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, ఏజీఎం రాజు, మేనేజర్ మల్లికార్జున్, ఏ డబ్ల్యు ఓ హెచ్ రజిని, ఎలక్ట్రికల్ ఏ.ఈ. లక్ష్మి , వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, సందీప్ రెడ్డి, సతీష్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, శ్రీనివాస్, స్థానిక కాలనీవా సులు గౌతమ్ రాయ్ , సీతారాజు, భుజంగరావు, సోమోజీ, వినోద్, ఖాదర్ హుస్సేన్, సత్య, మన్మధ నాయర్, రవికాంత్, సంతోష్ ,ఫాతిమా, చిత్ర రఘురాం, వాసవి, రాజు ప్రియ, లావణ్య, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంజూరు అయిన పనులు త్వరగా పూర్తి చేయాలి

• బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, మే 2 ( నినాదం న్యూస్ ) :** మేయర్ విజయలక్ష్మి, కమిష నర్ కర్ణన్ అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్ కు హాజరైన స్టాండింగ్ కమిటీ మెంబర్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. స్ట్రీట్ లైట్స్, సైన్ బోర్డ్స్, చెరువుల సుందరీకరణ, డ్రైన్, వీధి కుక్కల గురించి పలు సమస్యలపై కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడారు. మంజూరు అయిన పనులు ప్రారంభించడానికి చాలా సమయం తీసుకుంటున్నారు. పది పదిహేను రోజుల్లో పనులు ప్రారంభం అయ్యే విధంగా చూడాలని మేయర్, కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.

## గద్దర్ అన్న ఐకాన్ అవార్డుల ప్రధానం



**అల్వాల్, మే,2(నినాదం న్యూస్) :** ఈనెల 3 న శనివారం బి.ఎమ్. బిర్లా సైన్స్ సంటర్, భాస్కర ఆడిటోరియం, హైద రాబాద్ లో సాయంత్రం 5 గంటలకు సాయి అలేఖ్య సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యం లో, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అరుణ ఉపాద్రాష్ట నిర్వహణలో" జానపద -మా ప్రాణ పదం " తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కవులు, కళాకా రులకు " గద్దరన్న ఐకాన్ అవా ర్డు 2025." ఉగాది నూతన సంవ త్సరాన్ని స్వాగ తిస్తు ఒక వినూత్న మైన కార్యక్రమం.తెలంగాణ ఉద్యమలో పాల్గొన్న కవులు కళాకారులను 39 మందిని ఎంపిక చేసిఅవార్డులను అందజేయనున్నట్లు గద్దర్ అభిమాన సంగం అధ్యక్షులు సి ఎల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్, మంత్రులు, ఎమ్.పి.లు, ఎమ్.యల్. సి.లు,ఎమ్.యల్.సి.లు, అధికార్లు, అధికార్లు రాబోతున్నారు.కావున ప్రతి ఒక్కరిని హృదయ పూర్వ కంగా ఆహ్వానిస్తున్నాం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ షిస్టర్, అరుణ ఉపద్రాస్టా,చైర్మన్ సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ,.సీ.యల్. యాదగిరి, అధ్యక్షులు,గద్దర్ అభిమానుల సంఘం తెలిపారు

## ప్రభుత్వ వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత
# వాగ్దానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

• ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కార్యక్రమంలో ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్, మే 2 (నినాదం న్యూస్) :** చలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సభ విజయవంతం కావడంతో శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132 - జీడిమెట్ల డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల వైఫల్యం, అసమర్థ పాలనపై నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి గల తేడాను తెలియజేయాలి. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి నాయకుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతూ ఉండాలని సూచించారు. ఈ

## అంబేద్కర్ విగ్రహం పెట్టడాన్ని
# రాజకీయంగా వాడుకోవద్దు

• అనిల్ కిశోర్ గౌడ్‌పై కేసు పెట్టడానికి మైనంపల్లికి ఎలాంటి సంబంధంలేదు



**అల్వాల్, మే 2 (నినాదం న్యూస్) :** అంబేద్కర్ కొందరువాడి కాదు అందరివాడని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ నాయకులు తెలిపారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అన్నారు. కానాజీగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ నాయకుడు వెంకటాపురం కార్పొరేటర్ సబిత భర్త అనిల్ కిశోర్ గౌడ్ పై అల్వాల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయితే దానిని రాజకీయం చేయాలని చూడడం తగదన్నారు.కేసు మైనంపల్లి హన్మంతరావు ప్రోత్సహంతోనే పెట్టారని ఆరోపించడం బీఆర్ ఎస్ నాయకులు మానుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు సిఎల్ యాదగిరి, రఘునాథ్, సూర్యకిరణ్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ ప్రజల ఆరాధ్యుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను రాజకీయాలకు వాడుకోవడం ఏపాటి ధర్మమో ప్రజలు గమనించాలని కోరారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం అని చెప్పుకుంటున్న అనిల్ కిశోర్ గౌడ్ ప్రజలకు ఏపాటి మేలు చేసిండో ఇటు మచ్చబొల్లారం అటు వెంకటాపురం ప్రజలకు తెలుసని తెలిపారు. ఎలాంటి అనుమతిలేకుండా అంబేద్కర్ విగ్రహం పెడితే దానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ స్టేషన్ లో కెసు పెడితే దానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఎలా బాధ్యుడు అవుతాడని ప్రశ్నించారు. నీ రాజకీయ మనుగడకోసం ప్రజల మనిషి పిలిస్తే పలికే నాయకుడు మైనంపల్లిని లాగడం తగదని మరో సారి గుర్తు చేశారు. ఎవ్వరి రాజకీయ బిక్షతోని నాయకుడిగా ఎదిగావో ఒక్క సారి ఆలో సించుకోవాలని కోరారు. అలాగే పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడినుండి తొలగించకుండా దానికి తగిన పర్మిషన్ తో పాటు రక్షణ కంచె ఏర్పాటు చేసేలా కాంగ్రెస్ నాయకులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అల్వాల్ దళిత నాయకులు దేవేందర్, ఉదయ్ కుమార్, మహిళ నాయకురాలు వీనస్ మేరీ,ఏబ్లాక్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీ కాంత రెడ్డి, విష్ణు, కృష్ణ గౌడ్, కేబుల్ శేఖర్, మల్లెల శివ, టివి భాస్కర్, కిట్టు,పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన
# విద్యార్థులను అభినందించిన టీ కోటిరెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ లోని టి వి ఆర్ మోడల్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల ఆణిముత్యాలను టీవీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన, ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. 2025 మార్చ్ లో నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షలలో 154 మంది విద్యార్థులు హాజరు కాగా 67 మంది విద్యార్థిని విద్యార్థులు 500 నుండి 586 మార్కులు సాధించారు.అందులో 26 మంది విద్యార్థినీ విద్యార్థులు 550 నుండి586 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, ఫౌండర్ టి కోటి రెడ్డి పుష్పగుచ్ఛాల తో సత్కరించి విద్యార్థులను అభినందించారు. అనంతరం కోటిరెడ్డి మాట్లాడుతూ దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ తో పటిష్ట ప్రణాళికతో ఆచరించి ముందుకు సాగితే జీవిత ఆశయాన్ని సాధించి ఉన్నత శిఖరాలను చేరుతారని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి నేటి నుండి ప్రతిక్షణం అత్యంత విలువైనదని సమయం వృధా కాకుండా ఇంకా 5 సంవత్సరాలు కష్టపడి చదివితే జీవిత లక్ష్యాలను చేరుకొని ఆనందమయ జీవితాన్ని పొందుటకు, బంగారు భవిష్యత్తు లభిస్తుందన్నారు. బాల్యంలో శిక్షణ, యుక్త వయసులో క్రమశిక్షణ , వృద్ధాప్యంలో మీ జీవితానికి రక్షణ "గా నిలుస్తాయని, జీవిత దిశ నిర్దేశాలు సూచనలు తెలుపుతూ విద్యార్థులకు జీవితం, ఉన్నతమైన భవిష్యత్తు లభించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## పది ఫలితాల్లో సత్తా చాటిన
# కృష్ణవేణి హై స్కూల్ ముత్తంగి విద్యార్థులు

• 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు
• అభినందించి సత్కరించిన కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగాని




**జిన్నారం/పటాన్ చెరు, మే2 (నినాదం న్యూస్) :** పది ఫలితాలలో పటాన్ చెరు మండలం ముత్తంగి కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. గత నెల 30న వెల్లడించిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ముత్తంగి గ్రామంలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు 40 మందికి పైగా 500 పైగా నే మార్కులు సాధించడంతోపాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎన్నపు జోష్న (577) పాఠశాల టాపర్ గా నిలువగా, బొర్రా లాస్య (567), తెర్లి వర్షిని (563), మంత్రి కార్తిక (568), బొడ్డేపల్లి జోత్న్న (556), పడాల విశ్వాంత్(555), నాయక్ వాడి విద్యా సాగర్ (550) మార్కులు సాధించి తమ సత్తా చాటారు. గురువారం రాత్రి పాఠశాలలో ప్రిన్సిపల్ రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో కృష్ణవేణి, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగాని టాపర్ గండించిన విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజు సంగాని మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధించడంతోనే ఇది సాధ్యమని అదే కాక విద్యార్థులు సైతం కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించడం పట్ల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ప్రిన్సిపల్ రాజేష్ మాట్లాడుతూ.. 82 మంది విద్యార్థులు 10 పరీక్షలు వ్రాయగా అందులో 40 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పాఠశాల అత్యుత్తమ విద్య ప్రమాణాలు పాటించడం వల్లనే ఈ విజయం కృష్ణవేణి వశమైందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు కమ్యూనికేట్ చేయడంతో పాటు ఇంటి వద్ద వారి తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ కనపరచడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుజాత
# మనుమరాలు బర్త్డే వేడుకల్లో ఎమ్మెల్యే



**అల్వాల్, మే 2 (నినాదం న్యూస్) :**బిజెపి ఎగ్జిక్యూటివ్ నెంబర్ మొయి సుజాత మనవరాలుఆద్య మొదటి సంవత్సరం జన్మదిన వేడుకలను చంద్ర రెడ్డి గార్డెన్లో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వారి అనుచరులు బిజెపి నాయకులు బంధుమిత్రులుపాల్గొన్నారు

# పేదల సంక్షేమం పట్ల వెనకడుగు వేయం

• ప్రజా ప్రభుత్వంపై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్ష పార్టీలు
• కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి, మే02,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధి లోని 42 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు. ఆడపిల్లల పెళ్లిల్లు చేసే తల్లిదండ్రులకు ఖర్చులు భారం కాకుండా ప్రభుత్వం తరపున అందించే సాయమే ఈ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని, గత ప్రభుత్వ కాలంలో ఈ చెక్కులు చాలా ఆలస్యంగా వచ్చేవని కాని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వేగంగా చెక్కులను పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ మంచి పనిచేసినా విమర్శలు చేయడం, నిందలు వేయడం ప్రతిపక్షాలు అలవాటు చేసుకున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల పేరుతో కమీషన్లు దండుకొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చాయని అందుకే హామీల అమలు కాస్త అలస్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమం పట్ల మాత్రం వెనకడుగు వేయడం లేదని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం కేవలం ఆ పార్టీ నాయకుల రీసైక్లింగ్ దందా కే ఉపయోగపడిందని ప్రజలు ఆ బియ్యం తినలేక ఇబ్బంది పడ్డారని అన్నారు. ఇక బిజెపి సన్నబియ్యం తామే ఇస్తున్నామని క్రెడిట్ కోసం పాకులాడుతుందని బిజెపి సన్నబియ్యం ఇస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఈ పథకం ఎందుకు అమలు చేయడం లేదు అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల డైవర్షన్ పాలిటిక్స్ లో పడకుండా ప్రజలు తమకు మంచి చేస్తుంది ఎవరో తెలుసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపాలిటీ పనితీరు అద్భుతం

- రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం
- మున్సిపల్ సెక్రెటరీ చేతులమీదుగా మూడు కోట్ల ప్రోసిడింగ్
- సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.. కమిషనర్ ఆయాజ్



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించి నందుకు గాను మున్సిపల్ సెక్రటరీ టి. కే. శ్రీదేవి ఐఏఎస్ చేతుల మీదుగా మూడు కోట్ల నిధుల ప్రొసీడింగ్ కాపీని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ కు అందజేసిన మున్సిపల్ సెక్రెటరీ కె శ్రీదేవి ఐఏఎస్. ఈ సందర్భంగా మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో జమ్మికుంట మున్సిపల్ సిబ్బంది కష్టపడి పని చేసి, మొదటి స్థానం సాధించినందుకు గాను వారికి మూడు కోట్ల రూపాయల నిధులను అభివృద్ధి కొరకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ లో పనిచేస్తున్న సిబ్బంది సహకారం జమ్మికుంట పట్టణ ప్రజల స్పందించిన తీరు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా అక్క ప్రణాళికతో పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలవాలని పట్టణ అభివృద్ధికై మూడు కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మార్చి నెలకు ముందుగానే పన్ను వసూళ్లు పూర్తి చేయాలని కమిషనర్ అయాజ్ ను, సిబ్బందిని ఆదేశించారు. పన్ను వసూళ్లలో కష్టించి పని చేసిన మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మూడు కోట్ల నిధులు పట్టణంలోని జంక్షన్ లతో మున్సిపాలిటి ఆదాయం సమకూర్చే వాటికి, అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్, ఆర్.ఓ వాణి, మున్సిపల్ అధికారులు మహేష్, బిల్ కలెక్టర్ మొగిలయ్య, పాషా, కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలు శుక్రవారం సభతో పరిష్కారం

### -జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి




**కరీంనగర్, మే 2 (నినాదం న్యూస్):** మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని సరస్వతి అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండల్ మార్కండేయ నగర్ రెండవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ, ప్రతి మహిళా గర్భిణీ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ప్రభుత్వం శుక్రవారం సభకు హాజరవుతుందని దీనివల్ల సమస్య అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మ కతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీడీపీఓ సబిత మాట్లాడుతూ, ఆడవాళ్లు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మీరు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతీ, సీడీపీఓ సబితా, డి ఎం ఎండ్ హెచ్ వో వెంకట రమణ ,వైద్యాధికారి సఫోర్ , సూపెర్వైసర్ స్వప్న , సతీష్, శ్రీలత, కవిత, కవిత,బంగారం.బి. రమణ,గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## గట్టు ప్రశాంత్, కిమ్ ఫహద్ పై చర్యలు తీసుకోవాలి

### -పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ నేతలు



**కరీంనగర్, మే 2 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్ వసూల్ దందా చేశారని, ఫేక్ న్యూస్ పై దిన పత్రికల్లో వచ్చిన కథనాలను ప్రచురించి సోషల్ మీడియా మాధ్యమాలలో ప్రచారం చేస్తూ, వారి గౌరవా నికి భంగం కలిగిస్తున్నారని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విధంగా సోషల్ మీడియా మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తున్న యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్,, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్ అనే సదరు యువజన కాంగ్రెస్ నాయకులపై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా గజన్ నాయక్ , యువజన కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు కసీఫ్ మీర్జా ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ సూఫియాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు అర్జున్ గౌతమ్ రెడ్డి , జాప శ్రవణ్ రెడ్డి , మేడి రాజు , జెట్టి విశ్వేశ్వర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ దాసరపు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నేత పురమల్ల శ్రీనివాస్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలి

- పిసిసి అధ్యక్షునికి ఫిర్యాదు చేసిన అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు, సభ్యులు



**కరీంనగర్, మే 2(నినాదం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో ఇద్దరు దొంగలు ఉన్నారని పార్టీ పదవుల పై నేను పంపే నివేదికను అడ్డుకుంటున్నారు ఆ దుర్మార్గుడు అని బహిరంగంగా పార్టీ ఇంచార్జ్ విశ్వనాథ్ ముందు జిల్లా నాయకులు, కార్యకర్తలు మీడియా ముందు పరుషముగా మాట్లాడి పార్టీ పరువును తీయడానికి ప్రయత్నించాడు. గతంలో కూడా కరీంనగర్ నియోజకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అప్పుడు కూడా పార్టీ పెద్దలను బహిరంగంగా విమర్శించాడు. అప్పుడు కూడా షోకాస్ నోటీస్ ఇచ్చి ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడంతో మరింత రెచ్చిపోయి పార్టీ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నాడు. టిఆర్ఎస్ కోవర్టుగా పనిచేస్తున్నాడు. కరీంనగర్ నియోజకవర్గంలో పార్టీని నామరూపాలు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాడు దయచేసి. నిన్నటి సంఘటనపై పూర్తి వివరాలు తీసుకొని పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న పురముల శ్రీనివాస్ ను అసెంబ్లీ ఇండార్జ్ పదవి నుండి తొలగిస్తూ, పార్టీ నుండి సస్పెండ్ చేయవలసిందిగా మిమ్ములను మేము కోరుతున్నాము అని అర్బన్ బ్యాంక్ సభ్యులు పీసీసీకి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరినారు. వినతిపత్రం అందజేసిన వారిలో కరీంనగర్ సహకార కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు ముక్క భాస్కర్, మార్క రాజు, నాగుల సతీష్, బొమ్మ రాతి సాయి కృష్ణ, ముద్దసాని క్రాంతి, ఏ విద్యాసాగర్, బి లక్ష్మణ్ రాజు, తదితరులు ఉన్నారు.

## విశ్వంలోనే మొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి

- ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం, పాత్రికేయులు
- సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం
- తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి



**కరీంనగర్, మే 2(నినాదం న్యూస్):** ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, హాజరై మాట్లాడుతూ, నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమ వుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

### మావోయిస్టులను

## ఎన్‌కౌంటర్ చేయడం రాజ్యాంగ విరుద్ధం

- దేశవ్యాప్తంగా మోడీ,అమిత్ షా, రాక్షస పాలన నడుస్తుంది
- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రలలో ఛత్తీస్‌గఢ్ ఒరిస్సా,మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర సరిహద్దులలో ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతోమందిని ఎన్కౌంటర్ చేసి అందులో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అట్రాసిటీ ఇంచార్జ్ తిప్పారం సంపత్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు,చెంచులు,గోండులు, దళితులు ఆయా సామాజిక వర్గాలకు కనీసం కూడు,గూడు,గుడ్డ సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత కేంద్రానికి ఉన్న కూడా దానిని మరిచి అగ్రవర్ణాల కులాలకు, కార్పొరేట్ కంపెనీలకు అడవి ఆస్తి దోచి పెట్టాలని ప్రధాన లక్ష్యంతో మోడీ,అమిత్ షా , ఆడుతున్న నాటకంలో మావోయిస్టులు బలైపోతున్నారు మావోయిస్టులను నిర్మూలించాలంటే ప్రాణాలు తీయడం కాదని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంగా తెలియజేస్తున్నాం,మోడీ,అమిత్ షా, గాని మావోయిస్టుల పార్టీ నిషేధించిన పార్టీ అని చెప్పుతున్నారు కానీ మీ %=ూా% దేశంలో నాలుగు సార్లు 1947,1948,1975 నుండి 1977 వరకు,1992 నిషేధించ బడింది అప్పుడు మీ ఆర్ఎస్ఎస్ వారిని ఎవరిని కూడా ఎన్కౌంటర్ చేయలేదు కదా అని గుర్తు చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులను సలండర్ చేపించాలి. కానీ కాల్చి చంపడం సరికాదుఅన్నారు మనుషుల ప్రాణాలు చాలా విలువైనవి వెలగట్టలేనివి మావోయిస్టులు గత నెల నుండి శాంతి చర్చలు జరుపుదామని కాల్పుల విరమణ చేయమని చెప్పి లేఖలు కూడా రాశారు దానికి కేంద్రం స్పందించడం లేదు మొండి వైఖరితో మావోయిస్టుల ప్రాణాలు తీస్తున్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ గారు అనేకసార్లు ఎన్కౌంటర్లు సరైన పద్ధతి కాదని మావోయిస్టుల సమస్య దీర్ఘకాలిక సమస్యఅని దానిని పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించడం జరిగింది. మా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ చేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి, కే కేశవ రావు, జానారెడ్డి గార్లు చర్చలు జరిపి ఇప్పటికే కేంద్రానికి లేఖ రాయడం జరిగింది. మోడీ అమిత్ షా గార్లు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటే మావోయిస్టులతో చర్చలు జరపాలి కాల్పుల విరమణ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంపంగి అందరూ పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో మోడీ చిత్రపటానికి పాలభిషేకం



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్):** భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. బుదవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు కానీ మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ ఎస్టి తోపాటు ఇతర కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. ఈ కులగణణ 'సమ్మిళిత వృద్ధి' వేగం గా పుంజుకుంటుందని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో ముగించనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య, ఆరెల్లి శ్రీనివాస్,ఎండీ షఫీ, కంకణాల సురేందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి,తాళ్ల లావణ్య, మురహరి గోపాల్,తడిగోప్పుల రమేష్, వలసాని సునీల్,ఇంగ్లీ రమేష్, చదువు సాయిరెడ్డి,చిట్ల శ్రీనివాస్,మేకల మురళి,మర్రి చుక్కాల్ రెడ్డి,ఇరువాల రమేష్, పుట్ట శ్రీధర్, స్వామి దాస్, పల్లబోయిన వెంకటేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలతో ప్రజల కళ్లల్లో ఆనందం

- అభివృద్ధిని ఓర్వలేకనే ప్రభుత్వంపై విమర్శలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురామారావు



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అలాంటి ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురామరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కమిటీ ద్వారా ఇంటి ఎంపిక చేస్తున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అయినా టిఆర్ఎస్ బిజెపి వాళ్లు ప్రజా పాలన ను ఓర్వలేకే ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పదేళ్ల పాలనలో అటు దేశంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారు ఇచ్చిన వాగ్దానాలు మరిచి ఎన్నికల్లో మాత్రమే హామీలను ఇచ్చి అవి నెరవేర్చలేక ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రధాన అర్హులైన లబ్ధిదారులకు అందించడమే ధ్యేయం అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ఎలాంటి అవకతవకలు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకి వాటి ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు, కార్యకర్తలు అందరూ ఎలాంటి తప్పులు చేయరని ఇలాంటి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని ప్రతిపక్ష బిజెపి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం ధర్నా, రాస్తారోకో



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలు జరిగాయంటూ కోర్కల్ గ్రామంలో మహిళలు, పురుషులు ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. మండలంలోని కోర్కల్ గ్రామ మహిళలు, పురుషులు కరీంనగర్, జమ్మికుంట ప్రధాన రహదారిపై బైఠాయించి , నిరసన తెలిపారు. .ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ నిరుపేదలయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ కమిటీ సభ్యులు, అధికారులు వారికి నచ్చిన వారికే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు రాయడం విడ్డూరంగా ఉందన్నారు. కొంతమంది నాయకులు రూ.20 వేలు ఇస్తే ఇళ్ళు మంజూరు చెపిస్తామని అంటున్నారన్నారు. కవర్లు కప్పుకొని, ఉండటానికి నీడకూడ లేనివాళ్ళు ఉండగా సగం ఇళ్ల నిర్మాణం పూర్తయిన వారి దగ్గర డబ్బులు తీసుకొని వారి పేరు మీద ఇళ్ళు రాస్తున్నారని , ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరారు. మర్రి కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ మర్రి స్వామి , ఉప సర్పంచ్ అనిల్, కృష్ణ పాల్గొన్నారు.

## కుల గణనపై కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### -యూత్ కాంగ్రెస్ నాయకుడు రాచపల్లి సాగర్



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్) :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కుల గణన నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్రం లో మాదిరిగా దేశవ్యాప్తంగా కుల గణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని యూత్ కాంగ్రెస్ నాయకులు రాచపల్లి సాగర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, కుల గణన విషయంలో దేశవ్యాప్తంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడోయాత్ర చేసి సామాజిక న్యాయం జరగాలంటే కులగనన్న దేశవ్యాప్తంగా చేయాలని రాహుల్ గాంధీ ఆరోజే గుర్తించారని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ చెప్పడమే కాకుండా అధికారంలో ఉన్న తెలంగాణలో కుల గణన చేయడంతో పాటు దానినకి చట్ట భద్రత కల్పించి కేంద్రానికి పంపించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారని సాగర్ పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారి కుల గణన చేయించిన తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కులగనన పై కేంద్ర నిర్ణయం తీసుకునేలా దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా చేసిన రాహుల్ గాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

### -పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, మే 2 (నినాదం న్యూస్):** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించ కూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించ కూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## సివిల్ జడ్జిగా ఎంపికైన మానసకు పద్మశాలి సంఘం సన్మానం



**జమ్మికుంట, మే 2 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన బత్తుల మానస ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికవగా శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో 120 మంది అభ్యర్థులు తుది ఇంటర్వ్యూలో పాల్గొనగా, మానస 13వ స్థానంలో నిలవడంతో ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ. మానస ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేదలకు న్యాయాన్ని మరింత చేరువయ్యేలా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, బీసీ నాయకులు ఇప్పకాయల సాగర్, కూరపాటి రామచంద్రం పాల్గొన్నారు.

### ఉదయం లేదా రాత్రి..
## స్నానం ఎప్పుడు చేస్తే మంచిదో తెలుసా..?
### వైద్యులు ఏం చెబుతున్నారంటే..



**ప్రతిరోజూ స్నానం చేయడం అందరికీ అలవాటు. మంచి ఆరోగ్యానికి రోజూ స్నానం చేయడం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా, రిఫ్రెష్ చేస్తుంది. అయితే, భారతదేశంలో చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. అదే చైనా, జపాన్, కొరియా వంటి దేశాల ప్రజలు రాత్రిపూట స్నానాలు చేస్తారు. అయితే, మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఉదయం లేదా సాయంత్రం స్నానం ఎప్పుడు చేస్తే మంచిది..? సైన్స్ నిజంగా ఏం చెబుతుంది. ఆయుర్వేదం ఏం చెబుతుందో ఇక్కడ తెలుసుకుందాం..**


జపాన్‌లో చాలా మంది సాయంత్రం, రాత్రి స్నానం చేస్తుంటారు. ఇక్కడ రాత్రి స్నానం చేసే ఆచారం వారికి పురాతన సంప్రదాయంగా పాటిస్తుంటారు. రాత్రి పూట స్నానం చేయడం వల్ల పగటిపూట శరీరంపై పేరుకుపోయిన విషవ్యర్థాలు, మురికిని తొలగిపోతుందని నమ్ముతారు.. అదేవిధంగా, దక్షిణ కొరియాలో కూడా ఎక్కువ గంటలు పనిచేసిన తర్వాత విశ్రాంతి తీసుకోవడానికి ప్రజలు రాత్రిపూట స్నానం చేస్తుంటారు. కానీ, అమెరికా, యూరప్, కెనడా వంటి దేశాలలో మాత్రం ప్రజలు ఎక్కువగా ఉదయం పూట స్నానం చేస్తారు.

చైనీస్ సంస్కృతిలో కూడా ప్రజలు రాత్రిపూట స్నానం చేస్తుంటారు. రోజంతా పని చేసి అలిసిపోయిన తరువాత సాయంత్రం స్నానం చేయడం వల్ల ప్రతికూల శక్తి తొలగిపోతుందని చైనీయులు నమ్ముతారు. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. అయితే, చైనా వాతావరణం తేమగా, ఉష్ణమండలంగా ఉండటం ఒక కారణం. అందుకే అక్కడ జనాలకు బాగా చెమటలు పడతాయి. దీని వల్ల వారికి అనేక రకాల చర్మ వ్యాధులు వస్తాయి. అందుకే, వారు రాత్రిపూట స్నానం చేస్తారు.

కానీ, సైన్స్ ప్రకారం, రాత్రిపూట స్నానం చేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.. రోజంతా కష్టపడి పనిచేసిన తర్వాత స్నానం చేయడం వల్ల శరీరం ఉత్తేజంగా ఉంటుంది. రాత్రి స్నానం చేయడం వల్ల పగటిపూట కలిగే అలసట నిమిషాల్లో మాయమవుతుంది. బాగా నిద్రపడుతుంది కూడా. అందుకే చాలా మంది ఉదయం పూటనే కాదు, రాత్రిపూట కూడా స్నానం చేస్తారు. రాత్రి పడుకునే ముందు వేడినీటి స్నానం చేయడం వల్ల బాగా నిద్రపోతుందని పరిశోధనలో తేలింది. అయితే, ఉదయం స్నానం కూడా ముఖ్యం. ముఖ్యంగా రోజంతా చురుకుగా ఉండాలనుకునే వారికి ఉదయాన్నే స్నానం చేయడం తప్పనిసరి.

ఆయుర్వేదంలో, స్నానం అనేది శరీరం, మనస్సు, ఆత్మను తాజాగా, ప్రశాంతంగా ఉంచడానికి పనిచేసే చికిత్సా చర్య. ఆయుర్వేదంలో ఉదయం స్నానం చేయడం ఉత్తమమని నిపుణులు అంటున్నారు. ఉదయం సూర్యోదయానికి ముందు, సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు స్నానం చేయడం ఉత్తమమని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే, ఆయుర్వేదం ప్రకారం మధ్యాహ్నం స్నానం చేయడం మంచిది కాదు. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. అలా చేయడం వల్ల కండరాలు కణాలతో కప్పబడి వాపు వస్తుంది. దీనిని మైయోసిటిస్ అంటారు. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు, కంటి సమస్యలు వస్తాయి. భోజనం చేసిన తర్వాత కూడా స్నానం చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత, ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి కడుపుకు ఎక్కువ శక్తి, సరైన మొత్తంలో శరీర ఉష్ణోగ్రత అవసరం. కానీ, భోజనం తరువాత స్నానం చేయటం వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. దీనివల్ల ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల అజీర్ణం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే భోజనం చేసిన గంట లేదా గంటన్నర తర్వాత తలస్నానం చేయడం మంచిదని నిపుణులు అంటున్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి..?
### ఎన్ని లాభాలో తెలిస్తే..



పుట్టిన బిడ్డకు ముర్రుపాలు దగ్గరినుంచి వీలైనంత వరకు అమ్మపాలు తప్పనిసరిగా తాగించాలని పెద్దలు, వైద్యులు తరచూ చెబుతూనే ఉంటారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించటం వల్ల మేధోశక్తి పెరుగుతుందని అనేక అధ్యయనాలు తేల్చాయి. మొదటి పాలు నవజాత శిశువుకు ఒక అమూల్యమైన వరంగా చెబుతున్నారు.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వల్ల ఊహించని లాభాలు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

అమ్మపాలు తాగేవారిలో మేధోశక్తి కూడా అధికంగా ఉంటుందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. చిన్నప్పుడు వీలైనంత ఎక్కువకాలం అమ్మపాలు తాగిన వారిలో తెలివితేటలు కూడా ఎక్కువని తేలింది. సాధారణ పాల కంటే ముర్రుపాలలో భిన్నమైన పోషక విలువలను కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో అధిక మొత్తంలో యాంటీబాడీలు ఉంటాయని చెబుతున్నారు. ఇది హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి శిశువును కాపాడుతుంది. ఇవి శిశువు పెరుగుదల, అభివృద్ధికి చాలా అవసరం అంటున్నారు.

పసి పిల్లలకు తొలుత పట్టించే ముర్రుపాలు తక్కువ కొవ్వు కలిగి ఉంటుంది.. శిశువుకు సులభంగా జీర్ణమవుతాయి. ముర్రుపాలు శిశువు, తల్లి మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచడానికి సహాయపడతాయి. అందుకే ప్రతి తల్లి పుట్టిన వెంటనే తన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం చాలా ముఖ్యం అంటున్నారు వైద్యులు.

# ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారా..?
### ఖాళీ కడుపుతో ఈ పండు తిని చూడండి..!



ఫ్యాటీ లివర్ ఒకప్పుడు వృద్ధులలో ఎక్కువగా కనిపించేది. అయితే నేడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఆరోగ్యంపై ఆందోళన పెరుగుతుంది. అయితే కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కొన్ని సరళమైన, సహజమైన మార్గాలను ఎంచుకోవాలి.

మందులపై ఆధారపడటానికి బదులుగా సరైన ఆహారం, జీవనశైలిని అవలంబించడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని ఎక్కువ కాలం కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఉదయం ఖాళీ కడుపుతో రెండు ఆపిల్స్ తినడం వల్ల కాలేయ ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుంది. ఆపిల్స్ లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యమైన విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడతాయి. కాలేయం కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడతాయి. ఈ అలవాటును ప్రతిరోజూ అలవాటు చేసుకోవడం వల్ల కాలేయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

#### ఫ్యాటీ లివర్ లక్షణాలను గుర్తించడం

ఫ్యాటీ లివర్ వ్యాధి ప్రారంభ సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం. మెడ నల్లబడటం, చర్మంపై చిన్న చిన్న మొటిమలు కనిపించడం వంటివి ఫ్యాటీ లివర్ లక్షణాలు. ఫ్యాటీ లివర్ తో ఉన్నవారు బరువు తగ్గేందుకు ప్రయత్నించాలి. అంతేకాదు జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం.

ఆరోగ్యకరమైన కాలేయం కోసం ఈ ఆహారానికి దూరంగా ఉండండి కొన్ని ఆహారాలు కొవ్వు పేరుకుపోయెలా చేసి కాలేయాన్ని దెబ్బతీస్తాయి. వీటిలో వేయించిన, ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్‌లు ఉన్నాయి. ఇవి కాలేయ పనితీరును దెబ్బతీస్తాయి. అదనంగా ధూమపానం, మద్యపానం క్రమంగా కాలేయానికి హాని కలిగిస్తాయి. కనుక వీటిని తినడం పూర్తిగా తగ్గించండి.


#### కాఫీ కాలేయానికి అనుకూలమైన పానీయం

కాలేయ ఆరోగ్యానికి కాఫీ ఇస్తుందని.. అయితే కాఫీని మితంగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు తగ్గుతుందని.. కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధనలో తేలింది.



#### క్రమం తప్పకుండా వ్యాయామం కీలకం

కాలేయ ఆరోగ్యానికి క్రమం తప్పకుండా శారీరక శ్రమ చాలా ముఖ్యం. చురుకైన నడక , యోగా లేదా తేలికపాటి శారీరక శ్రమల వంటివి రోజూ 30 నిమిషాలు చేయాలి. ఇలా చేయడం వలన కాలేయ పనితీరు గణనీయంగా మెరుగుపడుతుంది. నిశ్చల జీవనశైలి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి దోహదం చేస్తుంది. కనుక చురుకుగా ఉండటం చాలా అవసరం.




#### రెగ్యులర్ హెల్త్ చెకప్‌లను మిస్ చేయవద్దు

అలసట , అజీర్ణం , పొత్తికడుపు ఉబ్బరం లేదా కళ్ళు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే కాలేయ పరీక్ష కోసం వైద్యుడిని సంప్రదించాలి. కాలేయ సమస్యలను ముందస్తుగా గుర్తించడానికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.



నినాదం మార్కెట్

### హోమ్‌లోన్ తీసుకునే వారికి
## ఎల్ఐసీ గుడ్‌న్యూస్..

#### భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గృహ రుణ రుణ రేటుకు బెంచ్‌మార్క్‌ను 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించింది.

ఈ రేటు తగ్గింపు వల్ల ఇప్పటికే ఉన్న రుణగ్రహీతలతో పాటు కొత్త గృహ రుణ గ్రహీతలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9, 2025న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత గృహ రుణ బెంచ్‌మార్క్‌లో ఈ రేటు తగ్గింపు ప్రకటించారు. ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ద్వారా గృహ రుణాలకు వడ్డీ రేటు ఇప్పుడు 8 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ రేటు తగ్గింపు కారణంగా గృహ రుణ వడ్డీ మొత్తం




మరింత అందుబాటులోకి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 28 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణంగా గృహ రుణాలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తూ ఉంటారు ఫిక్స్‌డ్ రేటు గృహ రుణాలు, ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలు. ఈ రేటు తగ్గింపు ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు గృహ రుణం బెంచ్‌మార్క్ రేటుపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడల్లా వడ్డీ రేటు సవరించి కొత్త వడ్డీ రేటును వసూలు చేస్తారు. సాధారణంగా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో వచ్చే గృహ రుణాలు పోలిస్తే ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు చౌకగా ఉంటాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల కంటే 1 శాతం నుంచి 2.5 శాతం వరకు ఎక్కువగా ఉంటాయి. ఫ్లోటింగ్ వడ్డీ రేటులో పెరుగుదల, తగ్గుదల తాత్కాలికమే, ఎందుకంటే ఇది మార్కెట్ ట్రెండ్‌లు, బెంచ్‌మార్క్ రేట్ల కదలిక మరియు బ్యాంక్ నిర్ణయించిన దాని ప్రకారం మారుతుంది. గృహ రుణాలు, ఇతర రుణాలు ఇప్పుడు బెంచ్‌మార్క్ రెపో రేటుతో అనుసంధానించి ఉంటాయి. కాబట్టి ఆర్‌బీఐ రెపో రేటుపై తీసుకునే నిర్ణయం మేరకు మీ గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి.

## ఆ రెండు కంపెనీలను వెనక్కి నెట్టిన టీవీఎస్..
### ఈవీ మార్కెట్‌లో టీవీఎస్ హవా

ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది.

గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది.

అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి.



అంటే దాదాపు 14 శాతం మార్కెట్ వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని ఆదేశించిందని గుప్పుమన్నాయి. అయితే అధికారిక నోటీసు గురించి తమకు తెలియదని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు.అలాగే టీవీఎస్, బజాజ్, ఏథర్ వంటి ఈవీ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఓలా అమ్మకాల్లో వెనుకబడింది. టీవీఎస్ ఏప్రిల్ నెలలో అత్యుత్తమ అమ్మకాలను సాధించి మొదటిసారిగా మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటో పనితీరు దాని చేతక్ ఈ-స్కూటర్‌కు సంబంధించిన అమ్మకాలతో బలపడింది. ఈ కంపెనీ క్యూ4 2025 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఓలా ఎలక్ట్రిక్ కూడా పబ్లిక్ మార్కెట్లో ఏథర్ ఎనర్జీ నుండి పోటీని ఎదుర్కొంటుంది.

### స్పోర్టీ లుక్‌తో ఆకర్షిస్తున్న
## నయా ఈవీ బైక్..
### ధర తెలిస్తే షాక్..!



భారతీయ ఆటోమొబైల్ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ బైక్‌లు ధర అనేది సామాన్యులకు దూరంగా ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఈవీ స్కూటర్ల ధరల స్థాయిలోనే కొన్ని కంపెనీలు ఈవీ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నారు.

తాజాగా ఒడిస్సీ కంపెనీ బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ బైక్‌ను మార్కెట్‌లో రిలీజ్ చేసింది. ఒడిస్సీ ఈవీ బైక్ మంచి స్పోర్టీ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఒడిస్సీ కంపెనీ దేశంలోనే అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ బైక్‌గా పేరు పొందిన ఎవోకిస్ లైట్‌ను విడుదల చేసింది. ఈ బైక్ ప్రారంభ ధర కేవలం రూ.1,18,000గా ఉంది. ఈ ఎలక్ట్రిక్ బైక్‌కు 60 వాట్స్ బ్యాటరీతో ఆకట్టుకుంటుంది.

ఒడిస్సీ ఎవోకిస్ లైట్ ఈవీ బైక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 90 కి.మీ.లు మైలేజ్ అందిస్తుంది. అలాగే ఎవోకిస్ లైట్ గంటకు 75 కి.మీ వేగంతో దూసుకుపోతుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఒడిస్సీ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ స్పోర్టి రైడ్‌లను గతంలో కంటే మరింత అందుబాటులోకి తెవడమే లక్ష్యంగా ఈ ఈవీ బైక్‌ను రిలీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ బైక్ పనితీరుతో పాటు సరసమైన ధరలకు సంబంధించి కచ్చితమైన కలయికగా ఉంటుంది.

ఎవోకిస్ లైట్ అధునాతన లక్షణాలతో ఆకట్టుకుంటుంది. కీలెస్ ఇగ్నిషన్, మల్టిపుల్ డ్రైవింగ్ మోడ్‌లు, మోటార్ కట్-ఆఫ్ స్విచ్, యాంటీ-థెఫ్ట్ లాక్, స్మార్ట్ బ్యాటరీ వంటి ఫీచర్లు ఈ బైక్‌ను మరింత ఆకర్షించేలా చేస్తున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బైక్ కోబాల్ట్ బ్లూ, ఫైర్ రెడ్, లైమ్ గ్రీన్, మాగ్నా వైట్ మరియు బ్లాక్ వంటి ఐదు రంగుల్లో కొనుగోలుకు అందుబాటులో ఉంది.



## బాల్య మిత్రుడికి బాసటగా నిలిచిన మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్

• కూతురు వివాహానికి ఆర్థిక చేయుత



**సుల్తానాబాద్, మే 02 (నినాదం న్యూస్):** బాల్య మిత్రుడు దూడం శ్రీనివాస్ కూతురు ప్రవ ల్లిక వివాహానికి 62 వేల 228 వందల రూపాయ లు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆర్థిక సహాయం అం దజేసి అతడికి బాసటగా నిలిచాడు.సుల్తానాబా ద్ మండల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1992 బ్యాచ్ కు చెందిన పదవతరగతి బాల్యమిత్రులు చేయి చేయి కలిపి పోగు చేసిన రూ.62.228 మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ చేతుల మీ దుగా నిరుపేద బాల్యమిత్రుడు దూడం శ్రీనివాస్ కు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ, నా కూతురు వివాహానికి 50 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేసిన మిట్టపల్లి ప్ర వీణ్ కుమార్ మనసున్న మహారాజని కొనియాడా రు.అలాగే బాల్య మిత్రులందరికీ కృతజ్ఞతలు తె లియజేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు గజబింకర్ శ్రీనివాస్ తో పాటు1992 బాల్య మిత్రులు పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ



**పెద్దపల్లి, మే 2 (నినాదం న్యూస్):** మండే ఎండలో మజ్జిగ పంపిణీ హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్ అధ్యక్షులు కుక్క శ్రా వణ్ కుమార్ ఆధ్వర్యంలో, అర్మినా బెల్లం చాయ్ సహకా రంతో శుక్రవారం మజ్జిగ పం పిణీ చేశారు.కునారం రోడ్డులో గల హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్ చలివేంద్రం వద్ద చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రజలకు దాహం తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లు అందజేయడంతో ఆ ప్రాంతంలో సందడి ఏర్పడింది.ఈ సందర్భంగా కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,ఉదయ్ నగర్ వార్డ్ ప్రజలకు మా హెల్పింగ్ హాండ్స్ సేవలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా 200 మజ్జిగ ప్యాకెట్లు హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్ సభ్యులు పంపిణీ చేయడంతో చుట్టుపక్కల గ్రామాల వారు కుక్క శ్రావణ్ కుమార్ కు,ఆర్మీ నా బెల్లం చాయ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మీనా బెల్లం చాయ్ ప్రోపరేటర్ శేఖర్,తిరుపతి, అభినవ్,శ్రీనాథ్, విజయ్,శ్రావణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీ : కార్మికుడు మృతి



**పెద్దపల్లి రూరల్, మే 02 (నినాదం న్యూస్):** పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామం వద్ద రహదారిపై లారీ కిందపడి గ్రామపంచాయతీ కార్మికుడు దుర్మరణం చెందా డు. సబితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా పనిచేస్తున్న నర్సయ్య ఎప్పటి లాగే శుక్రవారం తన విధుల్లో భాగంగా సైకిల్ పై వెళుతుండగా అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. లారీ టైర్లు నర్సయ్య మీదికి ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.బసంత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మంథని,పెద్దపల్లి ప్రధాన రహదారిపై లారీలు అతివేగంగా వెళ్తుండడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వచెందు తున్నారు.

## క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలి

### -గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




**గోదావరి ఖని, మార్చి 02 (నినాదం న్యూస్):** మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ గోదావరిఖని బస్ స్టాండ్‌లో ఓ క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డికి ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిల్కెట్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 30 బుధవారం గోదావరిఖని బస్ స్టాండ్‌లో చోటుచేసుకున్న ఒక సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని, అందులో ఓ క్రైస్తవ వ్యక్తి మతపరమైన కరపత్రాలు పంచుతున్నాడన్న కారణంతో, కొంత మంది మతోన్మాదులు అతనిని బలవంతంగా బస్టాండ్‌లో మోకాళ్ళ మీద కూర్చొబెట్టి, ముక్కు భూమికి రాయించి, బూతులు మాట్లాడుతూ అవమానకరంగా వ్యవహరించారని, అంతేకాక, బలవంతంగా మతమార్పిడి చేయించారని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్యని అన్నారు. ఈ చర్యను గోదావరిఖని క్రైస్తవ సమాజం తరపున తీవ్రంగా ఖండిరచారు. ఈ ఘటన క్రైస్తవుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని, భారత రాజ్యాంగం ప్రతి ఒక్క పౌరునికి మత స్వేచ్ఛను ఇచ్చిందని, ప్రతి ఒక్కరికి తన విశ్వాసాన్ని ప్రకటించుకునే హక్కు ఉందని, అయినప్పటికీ కొంత మంది వ్యక్తులు స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మతం పేరుతో భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం గమనార్హమని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని, ఈ చర్యకు మద్దతుగా వ్యవహరించిన బస్ స్టాండ్ సెక్యూరిటిని తక్షణం సస్పెండ్ చేసి, దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో గోదావరిఖని ప్రాంతంలో మత సామరస్యం నిలుపుకునే విధంగా, ఇలాంటి చర్యలు మరల జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంటర్ అడ్మిషన్ల పెరుగుదలకు కృషి చేయాలి

### -ఇంటర్ విద్యాధికారి కల్పన



**ధర్మారం మే 2 (నినాదం న్యూస్) :** ఈరోజున బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారులు, పరిశీలకులు కె. వసుంధరదేవి మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డి.ఐ.ఈ.ఓ) డి.కల్పన స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల పెరుగుదల, ప్రస్తుతం జరగబోయే సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన బోర్డు రూపొందించిన 20 రోజుల కార్యచరణను తక్షణమే అమలు చేయవలసిందిగా అధ్యాపకులను ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలను విజయవంతంగా కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కార్యాచరణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.గీతవాణి, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

• కలెక్టర్ కోయ శ్రీ హర్ష జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ అమలు

• రోడ్డు ప్రమాదాల నియంత్రణ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్



**పెద్దపల్లి మే 02 (నినాదం న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష,డి.సి.పి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్ర ణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని,రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లి లోని కూనారం జంక్షన్,కమాన్ జంక్షన్,బస్ స్టాండ్ జంక్షన్,మంథని ఫ్లై ఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచిం చారు.జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని,అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని,జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.లారీలు,ట్రాక్టర్ లు,భారీ వాహనాలు,కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్,ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు.రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదా రులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను,యాక్సిడెంట్ ఏరియా లో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం,త్రిబుల్ రైడింగ్,మద్యం తాగి వాహనం నడపడం,సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వం టివి ప్రమాదకరమని,చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి. ఈ.ఈ. భావ్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఏ.సీ.పీ.లు రమేష్ ,జి.కృష్ణ,కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్,ట్రాఫిక్ సిఐ,ఎస్ఐ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బలహీనుల భవిష్యత్తు రాహుల్ గాంధీ

• మాట ఇచ్చిండు కులగణన చేసిండు

• కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్



**పెద్దపల్లి, మే 02(నినాదం న్యూస్):** బలహీన వర్గాలకు బలం రాహుల్ గాంధీ యెనని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగినటువంటి అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలో ఉన్నటువంటి బలహీనవర్గాలకు వారికంత వాటా ఉండాలని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఆలోచన చేశారని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడితే తప్పకుండా కులగనన చేసి చూపెడతామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేసి చరిత్ర సృష్టించారని తెలిపారు.ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా కులగణన చేసినప్పుడే బలహీనవర్గాలు బాగుపడతాయని ఓబీసీ సెల్ పక్షాన అనేక పోరాటాలను నిర్వహించాలని దిశ నిర్దేశం చేసి పార్లమెంటు వేదికగా పాత్రికేయుల సమావేశాల వేదికగా అనేక కార్యక్రమాల్లో ఈ డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దేశ ప్రధానిని ఒప్పించి కులగననా చేపట్టే అంశంలో కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా దేశవ్యాప్తంగా కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చి విద్య ఆర్థిక రాజకీయ అంశాల్లో బలహీన వర్గాలను ముందుండే విధంగా ప్రోత్సహించినప్పుడే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి మెజారిటీగా ఉన్నటువంటి బలహీన వర్గాలు బాగుపడతాయని అన్నారు.ఈ నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇక్కడ కులగణన చేసి చూపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,జిల్లా శాసనసభ్యులు,పార్టీ జిల్లా అధ్యక్షులు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, అదేవిధంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కుల ఘనన కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఓబీసీ సెల్ లో రాష్ట్ర కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,జాతీయ కమిటీకి ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసిఎల్ పెద్దపల్లి జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొద్దుపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్, దరువుల రవి,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్





• శ్రీవాణి అధినేతలు రేకుల పల్లి సుష్మ శశాంక

• ఘనంగా శ్రీవాణి, పిజి కళాశాలల వార్షికోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, మే 02(నినాదం న్యూస్):** లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్య త్తు ఉంటుందని శ్రీ వాణి విద్యాసంస్థల అధినేత లు రేకులపల్లి సుష్మ శశాంకలు విద్యార్థులకు పి లుపు నిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండ లంనర్సయ్యపల్లి లోని విజయ ఫంక్షన్ హాల్ లో శ్రీవాణి,పీజీ కళాశాలల వార్షికోత్సవవేడుకలు అం బరాన్ని అంటాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ములుగు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్, కళాశాల అధినేతలు రేకులపల్లి సు ష్మ శశాంకలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ, ఓటమిపాఠాలునేర్చుకుని గెలు పుకు బాటలు వేసుకోవాలి అని సూచించారు. మే ధావులు ఓటమికి గల కారణాలను అన్వేషించు కుని విజయం సాధిస్తారని అన్నారు.అనంతరం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు అ న్ని రకాల స్కిల్స్ పెంపొందించడానికి అనేక కార్య క్రమాలు చేపడు తున్నామని అన్నారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ కళాశాల లో ఎక్కువ మంది విద్యార్థినిలు చదువుతున్నా రు కాబట్టి ఆ విద్యార్థినులు తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయా లని కోరారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్మాట్లాడుతూ కళాశాల విద్యా ర్థులు సాధించిన మార్కులు ఈ విద్యా సంవత్స రం కళాశాల లో నిర్వహించిన కార్యక్రమాల వివ రాలను వార్షిక నివేదిక లో సమర్పించడం జరిగిం ది. ఈ సందర్భంగా వార్షికోత్సవం సందర్భంగా ని ర్వహించిన క్రీడా పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్ , బాలసాని శ్రీనివాస్ గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది



**గోదావరిఖని మే 02 (నినాదం న్యూస్):** భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.బిజెపి నాయకులు మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది అన్నారు. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేయడం జరిగిందన్నారు..కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని,ఇలాంటి వాటితో సమాజంలో చాలా సందేహాలు ఉంటాయి అన్నారు.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతిన కుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు. కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం అని,బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది అన్నారు.. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని వారు ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగం బద్ధంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది" అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కోమల మహేష్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండు బోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్ నాయకులు తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్,తడగొండ నరసయ్య,అందె రాజకుమార్ చారి,బుంగ మహేష్, శివరామకృష్ణ,ఇరుగురాల శివకుమార్, కాదాసి శంకర్, మామిడి వీరేశం,దండు పవన్, ప్రవీణ్, పద్మ, అపర్ణ, సుద్దాల సాయి చరణ్, మబ్బు శివ, అయితే పవన్, శివకుమార్,తోకల రాజు,కన్నూరి రజినీకర్,జాతర్ల చంద్రయ్య, గద్దల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు...

## మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### -కోఆర్డినేటర్ దయ అరుణ



**సుల్తానాబాద్, మే 02(నినాదం న్యూస్):** మహిళలు చట్టాలపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకా లపై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అ రుణ సూచించారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా మ హిళా శిశు సంక్షేమ శాఖ ఏ సి డి పి ఓ శ్రీమతి సం పదకుమారి ఆధ్వర్యంలోసుల్తానాబాద్ అంగన్వా డీ కేంద్రంలో శ్రీమంతం అక్షరాభ్యాసం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ బాలింతలు తీసుకోవాల్సిన జాగ్ర తలు, మహిళా చట్టాలపై మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ అంగ న్వాడీ సెక్టార్ సూపర్వై జర్ శ్రీమతి స్వరూప, అం గన్వాడీ టీచర్ శ్రీమతి వినోద ఐ సి పి ఎస్ సభ్యు లు పాల్గొన్నారు.

## పొట్యాలలో విద్యా కుసుమం!

### -హైస్కూల్ టాపర్‌గా చెల్లోజుల కీర్తన



**గోదావరిఖని మార్చి 02 (నినాదం న్యూస్):** ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో పొట్యాల హైస్కూల్లో మొత్తం 42 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో పొట్యాల హైస్కూల్ టాపర్ గా,సతీష్ వాస వి, దంపతుల కుమార్తె చెల్లోజుల కీర్తన 520 మార్కులు సాధించి తల్లిదండ్రులకి, పొట్యాల గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టారు. కీర్తనని రామ గుండం ఎమ్మెల్యే తో సహా పలు రాజకీయ నాయకులు అభినందించారు.

## ఆదర్శ దంపతుల స్ఫూర్తిదాయక నిర్ణయం..!



**గోదావరిఖని మె 02 (నినాదం న్యూస్) :** గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన సింగరేణి కాంట్రాక్టర్ కట్ల లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యా యురాలు ఆయన భార్య కట్ల స్వరూప దంపతులు శు క్రవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. వారి కూతురు శ్రీమేధ పుట్టినరోజు సందర్భంగా దంపతులు ఇద్దరూ తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానాలను చేస్తామని అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీ హెచ్ లింగమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసుకు దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... దంపతులు తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద కొనియాడారు. మరణానంతరం నేత్రాలు , అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం అభినందనీయమ న్నారు. అనంతరం దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ప్రతినిధులు తాడబోయిన రాములు, సరోజన, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నాగుల శంకర్, సుందర్, దబ్బటి శంకర్, కుటుంబ సభ్యులు సమ్మక్క, చంద్రశేఖర్, స్రవంతి, సాహితీ, ప్రవీణ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో బెస్టు... మార్కుల్లో ఫస్టు

**రాష్ట్ర స్థాయి మార్కులతో రావూస్ హవా**
**ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రత్యేక ప్రతిభ**
**అభినందించిన యాజమాన్యం**


ఎండి.ఫారుక్


ఆయేషా బేగం


రాధా


దేవిక


బి.సంతోష్‌నాయుడు


రామ్‌కుమార్ ప్రిన్సిపాల్



**వనపర్తి ప్రతినిధి, మే 2 (నినాదం)**

రావూస్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రావూస్ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ సత్తాను చాటారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో బి.సంతోష్ నాయుడు 470 మార్కు లకు గాను 468 మార్కులు, ఎం. అక్షయ 467 మార్కులు, రిష్మా బేగం 467, ఏం.హర్షిత శ్రీ 466, ఏ.రాకేష్ 466 మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. బైపిసి మొదటి సంవత్సరం లో టి.రాధా 440 మార్కులకు గాను 435, కే.దేవిక 435, బి. గోవిందమ్మ 434, గీతాంజలి 433 మార్కులు సాధించి తమ ప్రతిభ కనబరిచారు. సిఇసి మొదటి సంవత్సరంలో ఎండి.ఫారుక్ ఖాన్ 500 మార్కులకు గాను 483 మార్కులు సాధించాడు. ఎంఇసి మొదటి సంవత్సరంలో అయేషా బేగం 487, పి. కీర్తన 484 మార్కులు సాధించింది. ఎంపీసీ రెండవ సంవత్సరంలో సందడి మాధవి 1000 మార్కులకు గాను 994, కె.హర్ష వర్ధన్ 991, బోధని గాయత్రి 990 మార్కులు సాధించి అందరినీ ఆకట్టుకున్నారు. బైపిసి రెండవ సంవత్స రంలో వై.మనీషా 990 మార్కులు, సీఈసీ సెకండి యర్ లో మొలరాళ్ల రవి 929 మార్కులు, ఎంఇసి సెకండియర్ లో గూరల్ల నందిని 1000 మార్కులకు గాను 910 మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. రావూస్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి కళాశాలకు పేరు, ప్రఖ్యాతలు తెచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ. రాంకుమార్, యాజమాన్య సభ్యులు ఏ.శ్రీనివాసులు, కే. శ్రీనివాస్, పి. అమరేందర్ రెడ్డి, బి. రమేష్ రెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.




# అపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**దాతల సహాయార్థం ఎదురుచూస్తున్న శ్రావణి**



**వైరా మే 2 (నినాదం న్యూస్):** వైరా మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామానికి చెందిన. కొమ్మోజి శ్రావణి, నిరుపేద పేదరాలు సెంటు భూమి కనీసం ఉండేటందుకు ఇల్లు కూడా లేక కిరాయి ఇంట్లో వుంటు కూలిపనులతో జీవణం కొనసాగిస్తున్న. కొమ్మోజి బాలకుమారికి ఇద్దరు కుమార్తెలు పెద్ద అమ్మాయి కొమ్మోజి శ్రావణి, బి ఎస్ సి నర్సింగ్ చదువు తుండగా. చిన్న కుమార్తె కవిత ఈ మధ్యనే ఇంటర్ పాస్ అయింది.అయితే కొమ్మోజి బాలకుమారికి కొన్ని ఆర్థిక ఇబ్బందులు చుట్టూ ముట్టడంతో పెద్ద కుమార్తె కొమ్మోజి శ్రావణికి. బిఎస్సి నర్సింగ్. పిజిఎఫ్ కాలేజీ సూర్యాపేటలో పూర్తి స్థాయిలో ఫీజు చెల్లించలేనందున. ఇంటికి పంపడంతో తల్లి తండ్రి దిక్కు తోచని స్థితిలో వైరా ఎమ్మెల్యేకి తమ గోడును విన్నవించుకున్నారు. వారి పరిస్థితిని అర్థం చేసుకోని సానుకూలంగా స్పందించినారు. కాకపోతే పిల్లలు చదువు కుటుంబ పరిస్థితి భారంగా మారడంతో 35000 మాత్రమే కట్టినారు. ఇంకా ఈ సంవత్సరం ఫీజు 75000 కట్టాలి. అలా నాలుగు సంవత్సరాలకు 4,00,000 కట్టమనగా ఏదో ఒక విధంగా 2,00,000 కడతామని చెప్పిన ప్రయోజనం లేకపోయింది. అందులో కూలి పనులు చేస్తూ ఇద్దరి పిల్లలను చదివించడం భారంగా మారిన తమ పరిస్థితిని అర్థం చేసుకోని ఎవ్వరైనా దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు.


**దాతలు సహాయం సాయం చేయదలచుకున్న వారు**
**సెల్ నెంబర్: 9392750776**
**బ్యాంకు ఖాతా నెంబరు : 62264985053**
**ఎస్‌బిఐ వైరా బ్రాంచ్‌లో వేయవలసిందిగా ప్రార్థిస్తున్నారు.**


# 'మిషన్ లీకేజీ'కి మరమ్మతులు


అధికారుల నిర్లక్ష్యంతోనే మిషన్ 'లీకేజీ'
- భగీరథ నీరు నేల పాలవుతున్న వైనం
- భగీరథ పనుల్లో లోపాలు..

**ఆళ్లపల్లి మే 2 నినాదం న్యూస్**

అధికారుల నిర్లక్ష్యంతోనే మిషన్ లీకేజి అనే శీర్షిక కథనం నినాదం దినపత్రికలో గత రెండు రోజుల క్రితం ప్రచురితం కాగా ఎట్టకేకలకు శుక్రవారం మిషన్ భగీరథ అధికారులు స్పందించి లీకేజీ మరమ్మత్తులు చేపట్టారు.







NINADAM CINEMA

# పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', సీటీమార్, 'సీతారామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్‌గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.




# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో...



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృథా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ప్లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటుడయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టుసాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.

# రెండు ఓటిటిల్లోకి ఓదెల-2 మూవీ



ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ఠ ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి.ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు- సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు- ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# స్పిరిట్ కోసం వంగా ముమ్మర యత్నాలు

ప్రభాస్ నటించబోయే సినిమాలలో సందీప్ రెడ్డి వంగాతో చేస్తున్న స్పిరిట్ కోసం అభిమానులు ఎదురు చేస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కొత్త నటీనటులను ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ ఫౌజీ. రాజసాబ్ షూటింగ్స్ పూర్తి చేసేలా జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు వంగా .ఈ సినిమాలో ఫస్ట్ టైం పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు ప్రభాస్. కానీ ఇప్పుడు ఈ సినిమాపై రకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ముందుగా రాజాసాబ్, ఫౌజీ సినిమాలను ఫినిష్ చేసి ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమా స్టార్ట్ చేస్తాడని ఆ వెంటనే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2 చేసి లైన్ లోనే సలార్ 2 ను కూడా చేసేలా ప్లానింగ్ జరుగుతోందట. ఇవన్నీ ఫినిష్ అయ్యాకే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ ఉంటుందని టాక్ నడుస్తోంది. అయితే ఇవన్నీ ఫేక్ అని విశ్వసనీయ సమాచారం. సందీప్ రెడ్డి వంగా మరే ఇతర సినిమాలు చెయట్లేదు. ఇటీవల ఆయన కథ చెప్పడానికి రెండుసార్లు చెన్నైకి వెళ్లి విజయ్ సేతుపతితో చర్చించారు. ప్రస్తుతం సేతుపతి గ్రీన్ సిగ్నల్ కోసం సందీప్ ఎదురు చూస్తు న్నారు.

# హిట్ టాక్ దక్కించుకున్న రైడ్-2

ఇటీవలి కాలంలో బాలీవుడ్ చిత్రాలు పెద్దగా సక్సెస్ సాధించింది లేదు. ఖాన్ హీరోల సినిమాలకి కూడా ఆదరణ దక్కడం లేదు. దాంతో బాలీవుడ్ పని ఖతమైనట్టే అని అందరు అనుకుంటు న్నారు. కాని ఇప్పుడు సీనియర్ హీరో అజయ్ దేవగణ్.. బాలీవుడ్‌కి ఊపిరి పోసాడు. ఆయన నటించిన రైడ్ 2 చిత్రం మంచి హిట్ టాక్ దక్కించుకో గా, తొలి రోజు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లే రాబట్టింది. అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్ నటించిన రైడ్ 2 చిత్రం మొదటి రోజు 18.25 కోట్ల వసూళ్లు సాధించింది. రైడ్ 2 మూవీ 2018లో వచ్చిన రైడ్‌కి సీక్వెల్ గా రూపొందింది. రైడ్ 2 చిత్రం ఐటీ- రైడ్స్ ప్రధానంగా తెరకెక్కగా, ఇందులో సౌరభ్ శుక్లా విలన్ పాత్ర పోషించారు. అదే సమయంలో, రైడ్ 2లో రితేష్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటించారు. దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా రైడ్ 2 చిత్రాన్ని 48 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించగా, ఈ చిత్రానికి భూషణ్ కుమార్, అభిషేక్ పాఠక్, కృష్ణ కుమార్ నిర్మాతలు గా వ్యవహరించారు. వాణీ కపూర్, రజత్ కపూర్, సౌరభ్ శుక్లా, సుప్రియా పాఠక్, అమిత్ సైల్, యశ్‌పాల్ శర్మ, గోవింద్ నామ్‌దేవ్, బ్రిజేంద్ర కాలా ప్రధాన పాత్రల్లో నటించారు. తొలి రోజు ఈ చిత్రం మంచి వసూళ్లే రాబట్టగా, వారాంతంలో మరిన్ని వసూళ్లు రాబడుతుందని అంటున్నారు. రైడ్ 2 జోరు చూస్తుంటే మొదటి వారాంతంలోనే బ్రేక్ ఈవెన్ అవుతుందనే ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బాలీవుడ్ సినిమా ఇటీ-వల బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్న నేపథ్యంలో రైడ్ 2 చిత్రం ఊపు తెచ్చేలా కనిపిస్తుంది. రైడ్ 2 సినిమాకు ఏకపక్షంగా హిట్ టాక్ రావడంతో నార్త్ ఇండియాలో ప్రేక్షకుల సానుకూలంగా స్పందించారు. ఓవర్సీస్‌లో ఈ సినిమా 5 కోట్ల మేర వసూళ్లు సాధించవచ్చు అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ సినిమా తొలి రోజు 20 నుంచి 22 కోట్ల మధ్య కలెక్షన్లు రాబట్టినట్లు- అర్థమవుతుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741